జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | మంగళవారం 19 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్
# జగన్‌కు ఫోన్

- ఉపరాష్ట్రపతి ఎన్డీయే అభ్యర్థి విజయానికి సహకరించాలని విజ్ఞప్తి
- పార్టీనేతలతో చర్చించి చెబుతానన్న జగన్
- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా రాధాకృష్ణన్‌ను అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే.
- ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టాలని ప్రతిపక్ష ఇండియా కూటమి భావిస్తోంది



**ఢిల్లీ**


బీజేపీ అగ్రనేత, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వైయస్‌ఆర్‌సీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్‌రెడ్డికి సోమవారం ఫోన్ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తమ కూటమి అభ్యర్థికి మద్దతు తెలపాలని వైయస్ జగన్‌ను ఆయన కోరారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా రాధాకృష్ణన్‌ను అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టాలని ప్రతిపక్ష ఇండియా - మిగతా3లో



## ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్

- అలాస్కా భేటీపై నేతల చర్చ..!
- పుతిన్-ట్రంప్ సమావేశం భారత్‌పై ప్రభావం అసంపూర్ణంగా ఉన్నాయి.
- ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారత్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.
- పుతిన్-ట్రంప్ మధ్య చర్చలు ఎలాంటి ఫలితాలను ఇవ్వకపోతే.. భారత్ మరిన్ని సుంకాలకు సిద్ధంగా ఉండాలని ట్రంప్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ హెచ్చరించారు.

## తప్పుడు ప్రచారాలను
# ఖండించాలి



- నిత్యం విషం చిమ్మడం, తప్పుడు ప్రచారమే వైకాపా పని
- "రాజధానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- ఊళ్లు మునుగుతాయని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.
- రాజధాని మునిగిపోయిందని.. ప్రాజెక్టులు కొట్టుకుపోతున్నాయంటూ సొంత అనుబంధ మీడియాలో అసత్యాలు ప్రచారం
- తప్పుడు ప్రచారంతో గందరగోళం సృష్టించాలని వైకాపా యత్నిస్తోంది
- వీటిని ఎప్పటికప్పుడు ఖండించాలి. ఈ విషయంలో మంత్రులు, పార్టీ నేతలు చొరవ చూపాలి

**అమరావతి**

నిత్యం విషం చిమ్మడం, తప్పుడు ప్రచారం చేయడమే వైకాపా పని అని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. రాజధాని మునిగి పోయిందని.. ప్రాజెక్టులు కొట్టుకుపోతున్నాయంటూ సొంత టీవీ, పత్రికలు, అనుబంధ మీడియాలో అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆ గ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెదేపా నేతలతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు', పార్టీ కమిటీల నియామకం తదితర అంశాలపై నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైకాపా దుష్ప్రచారంపై స్పందించారు. తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఖండించాలని నేతలకు ఆయన పిలుపునిచ్చారు. "రాజధానిపై తప్పుడు ప్రచాఝూనరం చేస్తున్నారు. ఊళ్లు మునుగుతాయని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రాజధాని కోసం పొన్నూరును ముంచారని ఒకసారి వార్త వేశారు. కొండవీటి వాగు - మిగతా3లో

## 2040కల్లా జాబిల్లిపై త్రివర్ణ పతాకం

- 'వ్యోమిత్ర' అనే రోబోతో ఆ యాత్రను చేపట్టబోతున్నాం
- ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర
- 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుంది
- 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారు
- కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్



## ఆంధ్రప్రదేశ్ లో డాటా సిటీ ఏర్పాటుకు
# సహకారం అందించండి

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బృందం సింగపూర్ పర్యటన వివరాలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల గురించి వివరించిన లోకేశ్

విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ తో మంత్రి నారా లోకేష్ భేటీ



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ నుంచి ఉద్యోగాల కోసం ఇతరదేశాలకు వెళ్లే యువతకు సాఫ్ట్ స్కిల్స్ లో శిక్షణ ఇచ్చేందుకు విశాఖపట్నంలో ఎఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డాటా సిటీ ఏర్పాటుకు కేంద్ర సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. న్యూఢిల్లీలో కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో డాటా - మిగతా3లో



## వారిని విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించండి

- డెస్క్ జాబ్ లేక రక్షణ సేవలకు సంబంధించిన ఇతర విధుల్లోకి తీసుకునేలా ఏదైనా పథకాన్ని తీసుకువచ్చే యోచన చేయాలి
- వైకల్యం వంటివి సంభవిస్తే.. దానిని ఎదుర్కోవడానికి బీమా రక్షణ కల్పించే అంశాన్ని పరిశీలించాలి : కేంద్రానికి సుప్రీం సూచన

## విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివ?

- విపక్ష ఇండియా కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది
- రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా 'ఇండియా' కూటమి ప్రకటించే అవకాశాలు



## కొత్త వారిని ప్రోత్సహించేలా
# మద్యం పాలసీ

- సెప్టెంబర్ 2025 నుంచి 2028 వరకు అమలు
- ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్
- రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ 275 ద్వారా ఈ నెల 13 న నూతన మద్యం పాలసీ విడుదల
- సెప్టెంబర్ 1, 2025 నుంచి మద్యం పాలసీపై రాష్ట్రంలో కొత్త విధానం అమల్లోకి



**అమరావతి**

మూడేళ్ల కాలపరిమితో రాష్ట్రంలో నూతన బార్ పాలసీని అమలు చేయనున్నట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్ తెలిపారు. సోమవారం గుంటూరు జిల్లా మంగళగిరి ఐహెచ్ సీ భవన్ లో గల ఎక్సైజ్ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తో కలిసి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ 275 ద్వారా ఈ నెల 13 న నూతన మద్యం పాలసీ విడుదల చేసిందన్నారు. సెప్టెంబర్ 1, 2025 నుంచి మద్యం పాలసీపై రాష్ట్రంలో కొత్త విధానం - మిగతా3లో

# కోస్తాలో రేపు భారీ వర్షాలు



- యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన ప్రభుత్వం
- కోస్తా తీరం వెంబడి గంటకు 40-60కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం
- రేపు కోస్తాలో చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం

**అమరావతి**

పశ్చిమమధ్య, వాయువ్య బంగాళాఖాతంలో కేంద్రీకతమైన తీవ్ర అల్పపీడనం సోమవారం రాత్రి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. మంగళవారం ఉదయానికి వాయుగుండంగా దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. కోస్తా తీరం వెంబడి గంటకు 40-60కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. సముద్రం అలజడిగా ఉంటుందని మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని సూచించారు. దీని ప్రభావంతో రేపు కోస్తాలో చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. - మిగతా3లో

# మాతమ్మ గుడి స్థలం దురాక్రమనకు గురికాకుండా కాపాడండి

**ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు పట్టా ఇవ్వండి**



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 18 ప్రజా జ్యోతి** ఎస్సీ ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందడం లేదని, దళితుల అనుభవంలో ఉన్న ప్రభుత్వ భూములు దురాక్రమనకు గురికాకుండా అనుభవంలో ఉన్న దళితులకే అనుభవ పత్రం మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గండికోట వెంకటేష్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సోమవారం పీలేరు తాసిల్దార్, ఎంపీడీవోలకు వినతిపత్రం అందజేశారు పీలేరు పట్టణం బండ్ల వంక లో వెలసిన శ్రీ మాతమ్మ తల్లి ఆలయం వద్ద మా అనుభవంలో ఉన్న ప్రభుత్వ స్థలం గుడి అవసరాలు నిమిత్తం కేటాయించి అనుభవ పత్రం మంజూరు చేయాలని బండ్ల వంక నివాసులు ఎం ఆర్ పి ఎస్ నాయకుల సహకారంతో సోమవారం గ్రీవెన్స్ సెల్ లో పీలేరు తాసిల్దార్ శివకుమార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతనము నుండి బండ్ల వంక కోటపల్లి రోడ్డులో శ్రీ మాతమ్మ తల్లి ఆలయం లో పూజలు నిర్వహించు కుంటూ గుడి ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 564 ప్రభుత్వ బంజర భూమి, బండపై ధీలు బోనాలు ఏర్పాటు చేసుకుని అక్కడి నుండి ఊరేగింపుగా పట్టణ పురవీధులలో ఊరేగింపులు నిర్వహించుకుని అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుందని, అంతేకాకుండా అదే బండపై మా పెద్దలు వడ్లు దంచుకుని దాని నుండి బియ్యం సేకరించి మనుగడ సాగించేవారిని దానికి గుర్తుగా అదే బండపై రోళ్ళు నేటికీ ఉన్నాయన్నారు అయితే ఇదే సర్వే నంబర్ లో రంగారెడ్డి అనే మాజీ మిలటరీ వ్యక్తికి ఐదు సెంట్లు పట్టా మంజూరు చేశారని మిగతా ఇంకా ఏడు, ఎనిమిది సెంట్ల ప్రభుత్వ భూమి (బండ ఉందని) ఉందని అందులోకి మమ్మల్ని రానీయకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గత మూడు నెలలకు ముందు అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఈ స్థలం పరిశీలించి అక్కడ జరిగే కట్టడాలను నిలుపుదల చేసి ఇది ప్రభుత్వ స్థలం ఇక్కడ ఎవరు ఎటువంటి కట్టడాలు కట్టరాదని అలా కట్టినట్టయితే కఠిన చర్యలు తీసుకోబడినని హెచ్చరించారని తెలిపారు దీనిపై ఉన్నత అధికారులు విచారించి గుడి అవసరాల నిమిత్తం, ఎస్సీ కమ్యూనిటీ హాలుకు అనుభవం అనుభవ పత్రం , కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అర్హులైన ఎస్సీ ఎస్టీల దరి చేరడం లేదని ఎస్సీ ఎస్టీ గ్రామాల్లో త్రాగినీరు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని త్రాగునీటి స్టోరేజ్ ట్యాంకులు శుభ్రపరచకపోవడంతో ఈ వర్షాకాలంలో నీటి ట్యాంకులు ఆచబట్టి పురుగులు పడుతున్నాయని అదే నీళ్లు తాగుతూ ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని దీనిపై ఉన్నతాధికార చర్యలు తీసుకుని దళిత గ్రామాల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు బండ్ల వంక పివి రమణ, టి వెంకటరమణ, చంద్రయ్య,మురళి, శ్రీనివాసులు, చరణ్, నరసింహ, అన్నవరం, భాస్కర, కుమార్ బండ్ల వంక వార్డ్ మెంబర్ ఎస్ స్వర్ణ, నివాసులు కే నాగ మునెమ్మ,భూదేవి, భారతి, దేవి, లక్ష్మీదేవి, అంజమ్మ, లలిత, రత్నమ్మ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌పై అభిశంసన!




న్యూఢిల్లీ: ఓట్ల చోరీ విషయంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమైన ఇండియా కూటమి.. మరో కీలక నిర్ణయం తీసుకునే యోచనలో ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ %+ఖుఅవంష్త్ర ఖబఖుతీ%పై అభిశంసనకు నోటీసులు ఇచ్చే దిశగా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. తాజాగా.. ఓట్ల చోరీ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు ఇవ్వాలని, లేకుంటే దేశానికి క్షమాపణలు చెప్పాలని రాహుల్ గాంధీకి సీఈసీ అల్టిమేటం జారీ చేసిన సంగతి తెలిసిందే. లోక్‌సభ ఎన్నికలు, తదనంతరం జరిగిన పలు రాష్ట్రాల ఎన్నికల్లో.. ఓట్ల దొంగతనం జరిగిందని, లక్షల కొద్దీ ఓట్ల తొలగింపు ద్వారా బీహార్‌లోనూ ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో.. కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఘాటుగానే బదులిస్తోంది. తాజాగా సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఆదివారం మీడియా సమావేశం నిర్వహించి మరీ విపక్షాల ఆరోపణలను తిప్పి కొట్టారు. వారం రోజుల్లో ఆరోపణలపై అఫిడవిట్‌ను సమర్పించాలని, లేకపోతే ఆరోపణలకుగానే పరిగణించి తదుపరి చర్యలకు వెళ్తామని.. లేకుంటే దేశానికి క్షమాపణలు చెప్పాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి అన్నారు. అయితే సోమవారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు.. సభల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఉపరాష్ట్రపతి అభ్యర్థి గురించి చర్చించేందుకు ఇండియా కూటమి నేతలు మల్లికార్జున ఖర్గే ఆఫీస్‌లో భేటీ అయ్యారు. ఈ క్రమంలో సీఈసీపై అభిశంసన అంశం ప్రస్తావనకు వచ్చినట్లు పలు జాతీయ మీడియా చానెల్స్ కథనాలు ఇచ్చాయి. అయితే.. ఈ భేటీ అనంతరం కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ సయ్యద్ నసీర్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ.. "భేటీలో అలాంటిదేం ప్రస్తావనకు రాలేదన్నారు. ఒకవేళ అలాంటి అవసరమే పడితే.. కచ్చితంగా చేస్తాం. ప్రజాస్వామ్యబద్ధంగా మాకున్న అన్ని ఆయుధాలను ప్రయోగిస్తాం" అని స్పష్టత ఇచ్చారాయాన. ఇదిలా ఉంటే.. సీఈసీ అనే రాజ్యాంగ హోదా ప్రతిష్టను జ్ఞానేష్ కుమార్ దిగజారుస్తున్నాడనంటూ విపక్ష పార్టీల ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఇవాళ ఆందోళనకు దిగాయి. బీజేపీకి సీఈసీ అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, తక్షణమే ఆయన రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. దీంతో.. ఇండియా కూటమి సీఈసీపై అభిశంసన నోటీసులు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లే కనిపిస్తోంది.

# అందుకే భారత్‌పై సుంకాలు.. చైనా, ఈయూ దేశాలకు మినహాయింపు




రష్యా నుంచి ఆయిల్ కొనుగోళ్లు జరుపుతుందని.. తద్వారా ఉక్రెయిన్ యుద్ధంలో పరోక్షంగా ఆర్థిక సాయం అందిస్తోందని ఆరోపిస్తూ ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై ఏకంగా 50 శాతం సుంకాలు(25 శాతం పెనాల్టీతో కలిపి) విధించింది. ఈ నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా తప్పుబడుతూ.. అదే పని చేస్తున్న చైనా, ఈయూల విషయంలో మినహాయింపు దేనికని అమెరికాను నిలదీసింది. దీనికి తోడు చైనా విషయంలో ట్రంప్ ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంపైనా పలు అనుమానాలు వ్యక్తం చేసింది. అయితే.. అమెరికా చైనాను ఎందుకు మినహాయించింది? ఇండియాపై భారీ టారిఫ్‌లు ఎందుకు? అనే ప్రశ్నలకు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రుబియో వివరణ ఇచ్చారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయనకు ఈ ప్రశ్నలు ఎదురు కావడంతో ఆయన వివరణ ఇచ్చారు. "భారత్, చైనాలు రష్యా నుంచి చమురు కొనుగోలు జరిపే దేశాలే. ఆ రెండు మాస్కోకు ప్రధాన భాగస్వాములే. అందులో ఎలాంటి సందేహాలు అక్కర్లేదు. కానీ, భారత్‌తో పోలిస్తే చైనా పరిస్థితులు అందుకు కాస్త భిన్నంగా ఉన్నాయి.. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేసి లాభపడుతోంది. అదే రష్యా నుండి చమురు కొనుగొలు చేసి.. దాన్ని శుద్ధి చేసి ప్రపంచ మార్కెట్‌కు చైనా విక్రయిస్తోంది. ఒకవేళ.. చైనా మీద మీద గనుక అదనపు సుంకాలు విధించాల్సి వస్తే ఆ ప్రభావంతో ప్రపంచ చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉంది" అని రుబియో వ్యాఖ్యానించారు. చైనాలో శుద్ధి అవుతున్న రష్యా చమురు గ్లోబల్ మార్కెట్‌లోకి వెళ్తోంది. ఒకవేళ చైనాపై అదనపు సుంకాలుగానీ, ఆంక్షలుగానీ విధించాల్సి వస్తే.. శుద్ధి చేసిన ఆ చమురు ప్రపంచ మార్కెట్‌కు అందదు. చమురు కొనుగోలు చేసే దేశాలు అధిక ధరలు చెల్లించాల్సి వస్తుంది. లేదంటే.. ప్రత్యామ్నాయ వనరులు వెతకాల్సి ఉంటుంది. అంతెందుకు.. చైనా నుంచి శుద్ధి చేయబడిన చమురును యూరప్ దేశాలే కొనుగోలు చేస్తున్నాయి. అదే సమయంలో.. యూరప్ దేశాలు స్వయంగానూ చమురు, సహజ వాయువును రష్యా నుంచి కూడా కొనుగోలు చేస్తున్నాయి. ఇంతకు ముందు.. చైనా, అమెరికాపై వంద శాతం సుంకాలు విధించాలనే సెనెట్ బిల్లు ప్రతిపాదనపై యూరోపియన్ దేశాలు పరోక్షంగా ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ ఆందోళన్నింటిని పరిగణనలోకి తీసుకునే ఆ పని చేయడం లేదు అని అన్నారాయన.

మరి ఐరోపా దేశాలపై సుంకాలు?

మరి రష్యా నుంచి చమురు, సహజ వాయువును కొనుగోలు చేస్తున్న యూరప్ దేశాలపై సుంకాలు విధిస్తారా? అనే ప్రశ్నకు రూబియో బదులిచ్చారు. యూరప్ నేరుగా ఆంక్షలు, సుంకాల విధింపు గురించి నా దగ్గర స్పష్టమైన సమాచారం లేదు. కానీ, పరోక్షంగా విధించే అవకాశాలు మాత్రం లేకపోలేదని అన్నారాయన. ఈ విషయంలో యూరోపియన్ దేశాలతో టిట్ ఫర్ టాట్ తరహా వాదనలు చేయడం నాకు ఇష్టం లేదు. కానీ, ఈ సమస్యను పరిష్కరించడంలో యూరోప్ నిర్మాణాత్మక పాత్ర పోషించగలదని మాత్రం నమ్ముతున్నా అని రుబియో అభిప్రాయపడ్డారు.

# ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ట్రంప్‌తో అలాస్కాలో జరిగిన సమావేశం గురించి ప్రధాని మోదీకి వివరించారు. ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా పుతిన్‌తో జరిగిన సంభాషణ గురించి వెల్లడించారు. ట్రంప్‌తో జరిగిన సమావేశం గురించి సమాచారాన్ని తెలియజేసినందుకు పుతిన్‌కు మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారత్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంలో భారత్ అన్ని ప్రయత్నాలకు మద్దతు ఇస్తుందని.. రాబోయే రోజుల్లో చర్చల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆగస్టు 15న అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన విషయం తెలిసిందే.

ఈ భేటీలో కాల్పుల విరమణపై చర్చించారు. అయితే, రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో కాల్పుల విరమణ అమలుపై ఏకాభిప్రాయానికి రాలేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోలు కోసం భారతదేశంపై 50 శాతం సుంకం విధించిన సమయంలో సమావేశం జరిగింది. సుంకాలపై భారత్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. అగ్రరాజ్యం చర్యలు అన్యాయం, అసంబద్ధమని పేర్కొంది. అయితే, జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. రష్యా అధ్యక్షుడు, ప్రధాని మోదీ మధ్య జరిగిన సంభాషణలను పరిశీలిస్తే.. అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా రష్యా భారత్‌తోనే ఉందని స్పష్టంగా తెలుస్తున్నది.

పుతిన్-ట్రంప్ సమావేశం భారత్‌పై ప్రభావం అసంపూర్ణంగా ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు కోసం భారత్‌పై తాను విధించిన 25 శాతం అదనపు సుంకం ప్రభావం కనిపించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక సందర్భాల్లో చెప్పారు. పుతిన్-ట్రంప్ మధ్య చర్చలు ఎలాంటి ఫలితాలను ఇవ్వకపోతే.. భారత్ మరిన్ని సుంకాలకు సిద్ధంగా ఉండాలని ట్రంప్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ హెచ్చరించారు. ఈ పరిస్థితుల్లో అలాస్కా సమావేశం తర్వాత భారతదేశం అతిపెద్ద ఎగుమతి కేంద్రం (అమెరికా)తో వాణిజ్య వివాదం మరింత కొనసాగే అవకాశం ఉంది. అయితే, డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఒక ప్రశ్నకు సమాధానంగా భారత్‌పై మరిన్ని సుంకాలు విధించాల్సి వస్తే.. తాను ఖచ్చితంగా చేస్తానని, అలా చేయాల్సిన అవసరం లేకపోవచ్చునని పేర్కొన్నారు.

## విపక్ష ఇండియా కూటమి
## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివ?

వచ్చే నెల 9న జరిగే ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్‌డీఏ కూటమి తమ అభ్యర్థిని ప్రకటించిన విషయం తెలిసిందే. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67)ను తమ అభ్యర్థిగా బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఎంపిక చేసినట్టు కూటమికి నేతృత్వం వహిస్తున్న బీజేపీ ఆదివారం వెల్లడించింది. అయితే, విపక్ష ఇండియా కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగానే ఇవాళ విపక్ష కూటమి పార్టీలు సమావేశమయ్యాయి. ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తమిళనాడుకు చెందని డీఎంకే పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివ పేరును ఆ పార్టీ ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుతం డీఎంకే కీలక భాగస్వామిగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా 'ఇండియా' కూటమి ప్రకటించే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎన్‌డీయే ప్రకటించడంతో, అదే తమిళనాడు నుంచి డీఎంకే అభ్యర్థిని దించడం ద్వారా బీజేపీ వ్యూహాన్ని తిప్పికొట్టాలని విపక్ష కూటమి భావిస్తోంది. అయితే, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది

## 2040కల్లా జాబిల్లిపై త్రివర్ణ పతాకం



**ఇంటర్నెట్ డెస్క్:** 2040లో భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. ఇందులో భాగంగా 2026లో మానవరహిత అంతరిక్ష యాత్ర చేపట్టడానికి భారత్ చర్యలు తీసుకుంటుందని.. 'వ్యోమ్మిత్ర' అనే రోబోతో ఆ యాత్రను చేపట్టబోతున్నామని వెల్లడించారు. ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుందన్నారు. 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 2014లో ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోదీ అంతరిక్ష సంస్కరణలను చేపట్టారన్నారు.

**శుక్లాపై చర్చ..ప్రతిపక్షాల వాకౌట్**

లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ భారత వ్యోమగామి శుక్లా గురించి ప్రసంగిస్తున్న సమయంలో ప్రతిపక్షాలు బిహార్ ఓటరు జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ..నినాదాలు చేశారు. శుక్లాపై ప్రసంగం పూర్తి కాకముందే సభ నుంచి వాకౌట్ చేయడం గమనార్హం. ప్రతిపక్షాల తీరును ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. దేశం అభివృద్ధి చెందడం, ముందుకు వెళ్లడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే ఈ విధంగా ప్రవర్తిస్తారని..ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మాత్రం సోషల్ మీడియా వేదికగా శుక్లా ఘనతను ప్రశంసించారు. ఆయన అంతరిక్ష యాత్ర దేశానికి గర్వ కారణమని కొనియాడారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో(ఐఎస్ఎస్) ఆయన.. మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను నిర్వహించారన్నారు. సమావేశం మధ్యలో విపక్ష ఎంపీలు నినాదాలు చేయడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభల్లో ప్రతిపక్ష నేతలు అర్థవంతమైన ప్రశ్నలు అడిగితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది కానీ ఇలా కాదని చురకలు అంటించారు. సభను మధ్యలో నిలిపివేసేలా నిరసనలు చేపట్టడం సరైన చర్య కాదన్నారు.

## వారిని విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించండి



**ఇంటర్నెట్‌డెస్క్:** శిక్షణలో దివ్యాంగులై కోలుకున్న క్యాడెట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కేంద్ర ప్రభుత్వం, భద్రతా దళాలు తమ స్పందనను తెలపాలని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. వారిని తిరిగి విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. వారిని డెస్క్ జాబ్ లేక రక్షణ సేవలకు సంబంధించిన ఇతర విధుల్లోకి తీసుకునేలా ఏదైనా పథకాన్ని తీసుకువచ్చే యోచన చేయాలని చెప్పింది. వివిధ సైనిక సంస్థల్లోని క్యాడెట్ల పరిస్థితులపై అత్యున్నత న్యాయస్థానం సుమోటోగా తీసుకొని విచారణ జరిపింది. వారికి మరణం, వైకల్యం వంటివి సంభవిస్తే.. దానిని ఎదుర్కోవడానికి బీమా రక్షణ కల్పించే అంశాన్ని పరిశీలించాలని, ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని కూడా పెంచాలని పేర్కొంది. గతంలో ఉన్నతస్థాయి సైనిక సంస్థలైన నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఇండియన్ మిలిటరీ అకాడమీ వంటి వాటిల్లో శిక్షణ పొందిన క్యాడెట్ల సమస్యలపై వచ్చిన మీడియా కథనం ఆధారంగా ఈ విచారణ జరిగింది. దాని ప్రకారం.. 1985 నుంచి వైద్యపరమైన కారణాలతో 500 మంది క్యాడెట్లు విధులకు దూరమయ్యారు. వారికి వస్తోన్న ఎక్స్‌గ్రేషియాకు.. వైద్య బిల్లులకు పొంతన లేదని పేర్కొంది.

## లేహ్‌లో ఫుడ్ పాయిజనింగ్..
## 100 మంది బాలీవుడ్ ఫిల్మ్ వర్కర్లకు అస్వస్థత

**లేహ్ :** జమ్మూకశ్మీర్‌లోని లేహ్‌లో కలుషిత ఆహారం తిని 100 మంది సినీ కార్మికులు అస్వస్థత గురయ్యారు. ప్రస్తుతం ఆ ఫిల్మ్ యూనిట్ వర్కర్ల ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు అధికారులు చెప్పారు. ఆదివారం రాత్రి వేళ ఎస్ఎన్ఎం ఆస్పత్రికి ఆ పేషెంట్లకు తీసుకువచ్చారు. తీవ్రమైన కడుపునొప్పి, తలనొప్పి, వాంతులు అవుతున్నట్లు ఆ వర్కర్లు ఫిర్యాదు చేశారు. బాలీవుడ్ సినిమా షూటింగ్ కోసం ఆ బృందం లేహ్‌లో ఉన్నది. ఆ కార్మికులు ఎవరూ స్థానికులు కాదు. ఆ లొకేషన్‌లో సుమారు 600 మంది భోజనం చేసినట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన ప్రదేశం నుంచి ఆహార శ్యాంపిళ్లను విశ్లేషణ కోసం సేకరించారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు ఆస్పత్రి డాక్టర్లు చెబుతున్నారు. చాలా మంది రోగులను డిశ్చార్జ్ చేసినట్లు డాక్టర్ తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ లో డాటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించండి

-మొదటిపేజీ తరువాయి

సిటీని అభివృద్ధి చేయడం వల్ల భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ హబ్ గా తయారవుతుందని చెప్పారు, దీనికి సహకారం కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వలస వెళ్లే కార్మికుల సంక్షేమం, భద్రత, గౌరవాన్ని కల్పించేందుకు ప్రవాస భారతీయ బీమా యోజన వంటి పథకాలను విస్తరించాలి, సంబంధిత ఫిర్యాదుల పరిష్కారం కోసం ఎపిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయండి. ఆంధ్రప్రదేశ్ లో జాతీయ, అంతర్జాతీయస్థాయి స్కిల్ కాంక్లేవ్ నిర్వహణలో భాగస్వామ్యం కల్పించినందుకు కృతజ్ఞతలు. ఇటువంటి కార్యక్రమాలకు నిరంతరం సహకారం అందించండి. వలస కార్మికులకు ఓవర్సీస్ ట్రైనింగ్, మైగ్రేషన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కోసం ఫాస్ట్ ట్రాక్ అనుమతులతోపాటు నిధులు మంజూరు చేయాలని మంత్రి నారా లోకేష్ కోరారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బృందం సింగపూర్ పర్యటన వివరాలు.. వివిధ రంగాల్లో రాష్ట్ర అభివృద్ధి కి సింగపూర్ ప్రభుత్వం తో జరిగిన చర్చల గురించి లోకేష్ వివరించారు. దీనికి మీ పూర్తి సహకారం కావాలని లోకేష్ జైశంకర్ ను కోరారు.

ఎపికి చెందిన సుమారు 35లక్షల మంది ప్రవాసాంధ్రులు విదేశాల్లో ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఉన్నారు. అమెరికాలో 10లక్షలు, గల్ఫ్ దేశాల్లో 8లక్షలు, ఐరోపా దేశాల్లో 4లక్షలమంది ప్రవాసాంధ్రులు ఉన్నారు. యుఎస్ లో అక్కడ ప్రజల తలసరి ఆదాయం %వి%70,000 డాలర్లు కాగా, ప్రవాసాంధ్రుల తలసరి ఆదాయం %వి%1,26,000 డాలర్లుగా ఉంది. ఐరోపాదేశాలు, ఆస్ట్రేలియా, జపాన్, కొరియా, తైవాన్ లతో మొబిలిటీ, మైగ్రేషన్ (%వీపీూూ%) భాగస్వామ్యాలను ఏర్పాటుచేయడంలో కేంద్రచర్యలు అభినందనీయం. ప్రపంచ నైపుణ్య రాజధానిగా భారత్ ను



తీర్చిదిద్దే ప్రయత్నాలకు ఆంధ్రప్రదేశ్ పూర్తి మద్దతునిస్తోంది. కార్మికుల భద్రత, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతానికి అవసరమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడం, రాష్ట్రస్థాయిలో ఆయా ఒప్పందాలను అమలుచేయడంలో ఎపి ముందంజలో ఉంటుందని మంత్రి లోకేష్ అన్నారు.

స్కిల్ డెవలప్ మెంట్, ఇనిస్టిట్యూషనల్ పార్టనర్ షిప్స్ కోసం నైపుణ్య భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడంలో ఎపి ప్రభుత్వం చురుగ్గా పనిచేస్తోంది. ఇందులో రష్యా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి జాయింట్ ట్రైనింగ్ అండ్ ఎసెస్ మెంట్ పై ట్విన్నింగ్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. వివిధ పారిశ్రామిక సంస్థలు, ఉద్యోగార్థులను అనుసంధానించే ఏకీకృత వేదికగా నైపుణ్యం పోర్టల్ ను త్వరలో ప్రారంభించబోతున్నాం. నైపుణ్యం కలిగిన యువతకు విదేశాల్లో ఉద్యోగావకాశాలను కల్పించడానికి, పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రప్పించడానికి జపాన్, కొరియా, తైవాన్లతో కలసి మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్టనర్ షిప్ అరేంజ్ మెంట్ (%వీపీూూ%) ఉమ్మడి ప్రాజెక్టుల ఏర్పాటుపై దృష్టిసారించాం. ప్రపంచ దయాస్పోరా వేదికగా ఐటి, సాంకేతిక ఆవిష్కరణలు, ఉన్నత విద్య రంగంలో పెట్టుబడులు, నాలెడ్జి ట్రాన్సఫర్ కోసం ఎపి ప్రభుత్వం పిలుపునిచ్చింది. ఆంధ్రప్రదేశ్ యువతకు మెరుగైన విదేశీ ఉద్యోగావకాశాల కల్పనకు కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్ కు డాటా షేరింగ్ సహకారాన్ని అందించాల్సిందిగా కేంద్రమంత్రి జైశంకర్ కు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# అమరావతి నిర్మాణంలో మరో దేశం

**విజయవాడ :** అమరావతి రాజధాని నిర్మాణ విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడు మీద ఉంది. 2028 నాటికి రాజధానికి ఒక రూపం తేవాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనుల్లో వేగం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణీత గడువులోక ప్రధాన భవన సముదాయాలను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులతో పాటు అమరావతి రాజధాని నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరుతూ.. ఆ మధ్య సీఎం చంద్రబాబు, ఇతర మంత్రులు సింగపూర్ పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమరావతి రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు ఓ దేశం ముందుకు వచ్చింది. ఐదు రోజుల పర్యటన నిమిత్తం సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ దేశమంత్రులతో సైతం సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. మంత్రి టాన్ సి లంగ్ తో చంద్రబాబు స్వయంగా భేటీ అయ్యారు. అమరావతి నిర్మాణంలో భాగం కావాలని కోరారు. దీనికి ఆయన అంగీకరించలేదంటూ వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు అనూహ్యంగా మరో దేశం అమరావతి రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. సింగపూర్ కు బదులుగా వియత్నాం ఆసక్తి చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అమరావతిలో రెండు వేల ఎకరాల్లో స్టార్టప్ ఏరియాను అభివృద్ధి చేసేందుకు వియత్నాం ముందుకు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. నవ నగరాల్లో అమరావతిని నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అందులో భాగంగా స్టార్టప్ ఏరియాను(ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు చంద్రబాబు. దానిని అభివృద్ధి చేయడం ద్వారా



అమరావతికి ఒక తుది రూపం తీసుకురావాలని భావిస్తున్నారు. గతంలో ఆ బాధ్యతను సింగపూర్ కు అప్పగించారు. అయితే 2019లో ప్రభుత్వం మారడం.. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రాజధానుల వైపు మొగ్గు చూపిన నేపథ్యంలో దానికి బ్రేక్ పడింది. అప్పట్లో సింగపూర్, సి ఆర్ డి ఏ మధ్య 1679 ఎకరాల స్టార్టప్ ఏరియా అభివృద్ధికి ఒప్పందం కుదిరింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులను దారుణంగా అవమానించింది. రకరకాలుగా అమరావతిపై విషం చిమ్మింది. ఇప్పుడు కూడా చంద్రబాబు బృందం సింగపూర్ పర్యటన నేపథ్యంలో విపరీతమైన మెయిల్స్ పెట్టినట్లు వార్తలు వచ్చాయి. ఇటువంటి తరుణంలో వియత్నాం ప్రభుత్వం రాజధాని నిర్మాణంలో పాలు పంచుకునేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

# కార్యకర్తలకు లోకేశ్ కిక్..

**కాకినాడ :** తెలుగుదేశం పార్టీని మూడు రకాలుగా చూడాలి. ఒకటి ఎన్టీ రామారావు హయాంలో.. పార్టీ ఆవిర్భావం నుంచి 1995 వరకూ ఎన్టీఆర్ మాట వేదంగా ఉండేది. పార్టీ క్యాడర్ కు ఆయన మాటలు పూర్తి స్థాయిలో మత్తు నిచ్చేవి. ఆయన డైలాగులతో, హావభావాలతోనే ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి పార్టీ పెట్టి ఎనిమిది నెలల్లో అధికారంలోకి తెచ్చిన చరిత్రను గడించారు. అయితే తర్వాత ఆయన శకం పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 1995 నుంచి వచ్చారు. చంద్రబాబు నాయుడు ఆచితూచి వ్యవహరించే వారు. అధికారంలో ఉన్నప్పుడు క్యాడర్ మనసులో ఉన్నది గుర్తించలేకపోయేవారని, అధికారంలో లేనప్పుడు మాత్రం ఆయనకు కార్యకర్తలు గుర్తుకు వచ్చేవారని ఇప్పటికీ పార్టీలో నేతలు అంటుంటారు. 1995 నుంచి 2024 వరకూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పార్టీ అధినేతగా ఆయన నాలుగు సార్లు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చారు. చంద్రబాబు నాయుడు స్వయం శక్తితో ఎదిగిన నేత. తన వ్యూహాలు, రాజకీయ ఎత్తుగడలతో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని ఇప్పటి వరకూ లాక్కుని వచ్చారంటే ఆయన శ్రమ ఫలితమే. నందమూరి వారసులకు పార్టీ చిక్కి ఉంటే ఏమయి పోయి ఉండేదో తెలియదు కానీ, చంద్రబాబు చేతిలో పార్టీ మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లిందని అనేవారు ఇప్పటికీ సీనియర్ నేతలున్నారు. ప్రతి ఎన్నికకు తన వ్యూహాన్ని మారుస్తూ.. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన నేత చంద్రబాబు నాయుడు అని వేరే చెప్పాల్సిన పనిలేదు. కానీ ఆయన సాఫ్ట్ కార్నర్ సీనియర్ నేతలకు నచ్చుతుందేమో కానీ యువనేతలకు, క్యాడర్ కు నచ్చదుఇక పార్టీ అధినేతగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రిగా ఆయన కొనసాగుతున్నప్పటికీ ప్రస్తుతం మాత్రం పార్టీలో, ప్రభుత్వంలో లోకేశ్ మాట చెల్లుబాటు అవుతుంది. యువగళం పాదయాత్రతో కార్యకర్తల



మనోభావాలను తెలుసుకున్న చినబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు పరుస్తున్నారు. ముఖ్యంగా రెడ్ బుక్ నుంచి నిన్న మొన్నటి పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక వరకూ లోకేశ్ ఆదేశాలే పార్టీకి హైప్ తెచ్చాయని చెప్పాలి. గత ప్రభుత్వంలో తాము అనుభవించిన ఆవేదనను చినబాబు తీర్చేస్తున్నారని క్యాడర్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాడు అధికారంలో ఉన్నప్పుడు తమపై చెలరేగిన నేతలను అరెస్ట్ చేయించడంలో చినబాబు ఆదేశాల వల్లనే జరిగిందని బలంగా క్యాడర్ నమ్ముతుంది. అందుకు తగ్గట్లుగానే లోకేశ్ కూడా ఎక్కడకు వెళ్లినా క్యాడర్ తో మమేకమవుతున్నారు. గత ప్రభుత్వంలో తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు అన్యాయం చేసిన వారిని వదలడం లేదు. వారు అధికారులు కావచ్చు. ప్రజాప్రతినిధులు కావచ్చు. కత్తికి .. కత్తి.. కేసుకు.. కేసు అన్న రీతిలో ఆయన బదులివ్వడం పసుపు పార్టీ క్యాడర్ లో మంచి హుషారును ఇస్తుంది. అంతేకాదు ఫుల్లు కిక్కుకూడా ఇస్తుంది. అందుకే చినబాబు లోకేశ్ క్యాడర్ గురించి చేసే ఏ ఆలోచనలోనూ వెనుకంజ వేయడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా బిజీగా గడుపుతున్న ప్పటికీ పార్టీ బాగోగులను, క్యాడర్ సంక్షేమాన్ని మాత్రం లోకేశ్ పట్టించుకుంటున్నారని సోషల్ మీడియాలో కూడా పెద్దయెత్తున ఆయనను ప్రశంసిస్తూ పోస్టింగ్ లు కనిపిస్తున్నాయి. మొత్తం మీద నారా లోకేశ్ ప్రత్యర్థులను తొక్కి నార తీస్తున్నాడన్న సంతోషం మాత్రం తెలుగు తమ్ముళ్లలో ఉంది.

## కొత్త వారిని ప్రోత్సహించేలా మద్యం పాలసీ

-మొదటిపేజీ తరువాయి

అమల్లోకి వస్తుందన్నారు. 1 సెప్టెంబర్, 2025 నుంచి 31 ఆగస్టు, 2028 వరకు ఈ విధానం వచ్చే మూడేళ్ల పాటు రాష్ట్రంలో అమలులో ఉంటుందన్నారు. గతంలో వేలం వేయడం ద్వారా బార్లను కేటాయించగా, ఇప్పుడు లాటరీ పద్ధతిని అమలు చేస్తున్నామన్నారు. దీనికోసం 840 బార్లకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కొత్త విధానంలో ఉదయం 10 నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లు తెరిచి ఉంటాయన్నారు. ప్రస్తుత పాలసీ ప్రకారం రాత్రి 11 గంటల వరకు మాత్రమే బార్లు తెరిచి ఉండేవన్నారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ. 35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ. 55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ. 75 లక్షల చొప్పున బార్ల లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఏడాది 10 శాతం లైసెన్స్ ఫీజు అన్ని కేటగిరీలకు పెరుగుతుందన్నారు. గీత కార్మికుల కులాల కోసం 10 శాతం బార్లను రాష్ట్ర ప్రభుత్వం రిజర్వ్ చేసిందన్నారు. వీటికి సాధారణ బార్ ల లైసెన్సు రుసుముల్లో 50 శాతం తక్కువగా రుసుముగా ఉండనుందన్నారు. అన్ని బార్లను లాటరీ పద్దతిన జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో తీయడం జరుగుతుందన్నారు. గతంలో బార్ లైసెన్స్ పొందాలంటే రెస్టారెంట్ లైసెన్స్ ముందే ఉండాల్సి ఉండేదన్నారు. ఈ సారి ఈ నిబంధనను సడలించడం జరిగిందన్నారు. 15 రోజుల్లో రెస్టారెంట్ ఏర్పాటు చేసుకునే సౌలభ్యాన్నిప్రభుత్వం కల్పించింది కాని కొన్ని సందర్భాల్లో ఇంకో 15 రోజుల్లోగా రెస్టారెంట్ ఏర్పాటు చేసుకునే సౌలభ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రతి ఏడాది 10 శాతం ఫీజు పెంచుతామన్నారు. గతంలో ఒకేసారి ఆగస్ట్ లోపు లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉండేదన్నారు. ఈసారి 6 సార్లుగా చెల్లింపులు చేయవచ్చన్నారు. ఇవాల్టి నుంచి ఈ నెల 26 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 28 న లాటరీ తీసి బార్లు కేటాయిస్తామన్నారు. ధరఖాస్తుదారులు అప్లికేషన్లను ఆన్ లైన్, ఆఫ్ లైన్, హైబ్రిడ్ మోడ్ లోనూ ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ అందుబాటులోకి వస్తుందన్నారు. ఎంతో పారదర్శకంగా బార్ పాలసీ తీసుకురావడం జరుగుతుందన్నారు. కొత్త వారు ఈ బిజినెస్ లోకి రావడానికి కొన్ని మార్పులు చేశామన్నారు. గతంలో బార్లు ఉదయం 11 నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేవన్నారు. ఈసారి ఉదయం 10 నుంచి రాత్రి 12 వరకు బార్లకు అనుమతి ఉంటుందన్నారు. అన్ని కేటగిరీలో అప్లికేషన్ ఫీజు 5 లక్షలు గా నిర్ణయించామన్నారు. గతంలో కేటగిరీల బట్టి 7.5 లక్షలు, 10 లక్షల వరకు బార్ల అప్లికేషన్ ఫీజు ఉండేదన్నారు. కొన్ని చోట్ల మద్యం సిండికేట్లు కొత్త వారిని రాకుండా చేసే అవకాశం ఉందని, వాటిని ఆపేందుకు కొత్త నిర్ణయాలు తీసుకున్నామన్నారు. గతంలో కంటే లైసెన్స్ ఫీజు 70 నుంచి 50 శాతానికి తగ్గాయన్నారు. ఎయిర్ పోర్ట్స్ లో బార్ల లైసెన్స్ కు ప్రభుత్వం నుంచి త్వరలో గైడ్ లైన్స్ రావాల్సి ఉందన్నారు.

## కోస్తాలో రేపు భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

భారీవర్షాలు, బలమైన గాలుల నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న భవనాలు,గోడలు వద్ద ఉండరాదని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎగువ ప్రాంతాల్లో, మన రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు గోదావరి, కష్ణా, తుంగభద్ర నదుల వరద ప్రవాహం హెచ్చరిక స్థాయికు చేరనప్పటికీ వివిధ ప్రాజెక్టులలోని నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున ఆయా నదీపరీవాహక ప్రాంత, లోతట్టు/లంక గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బోట్లు, మోటర్ బోట్లు, స్టీమర్లలతో నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలు పట్టడం, స్నానాలకు వెళ్ళడం లాంటివి చేయరాదని సూచించారు. గోదావరి నదికి వరద ప్రవాహం స్వల్పంగా పెరుగుతుందని సోమవారం సాయంత్రం 5 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 37.7 అడుగులు అందని పేర్కొన్నారు. ధవళేశ్వరం వద్ద ఇన్, ఔట్ ఫ్లో 4.35 లక్షల క్యూసెక్కులు ఉందన్నారు. ప్రకాశం బ్యారేజి వద్ద కష్ణానది వరద సోమవారం సాయంత్రం 5 గంటల నాటికి ఇన్, ఔట్ ఫ్లో 2.53 లక్షల క్యూసెక్కులు ఉందన్నారు. సోమవారం సాయంత్రం 5 గంటల నాటికి అల్లూరి జిల్లా మారేడుమిల్లిలో 73మిమీ, మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురంలో 66మిమీ, శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో 60.2మిమీ, అల్లూరి జిల్లా కొత్తూరులో 59.5మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు.

## తప్పుడు ప్రచారాలను ఖండించాలి

-మొదటిపేజీ తరువాయి

ఎత్తిపోతల పంపులు పనిచేయడం లేదని మరోసారి ప్రచారం చేశారు. ప్రకాశం బ్యారేజ్ ప్రమాదంలో పడిందని ఓ సారి వార్త వేశారు. తప్పుడు ప్రచారంతో గందరగోళం సృష్టించాలని వైకాపా యత్నిస్తోంది. వీటిని ఎప్పటికప్పుడు ఖండించాలి. ఈ విషయంలో మంత్రులు, పార్టీ నేతలు చొరవ చూపాలి. ఖండించకపోతే తప్పుడు ప్రచారాలనే నిజం అనే స్థాయికి తీసుకెళ్తారు. మంచి గురించే కాదు.. చెడు చేసేవారి గురించీ ప్రజలను చైతన్య పరచాలి. రాజకీయ ముసుగులో ఉండే రౌడీలను కట్టడి చేసే విషయంలో కఠినంగా ఉంటాం. ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. నాయకుడు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలి. అసత్య ప్రచారాలను దృష్టిలో పెట్టుకుని మరింత క్రమశిక్షణతో ఉండాలి. మీ మాట, చర్య ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఉండకూడదు. ఏ ఒక్కరూ వివాదాలకు ఆస్కారం ఇవ్వకూడదు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల కోసం నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తున్నాం. ఇతర పదవుల భర్తీ కూడా త్వరలోనే చేపడతాం. పార్టీ కమిటీలను సాధ్యమైనంత వరకు ఈ నెలాఖరుకు పూర్తిచేయాలి. పులివెందుల, ఒంటిమిట్టలో విజయానికి కృషి చేసిన నేతలకు అభినందనలు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చినా కూటమి అభ్యర్థులు గెలవాలి" అని చంద్రబాబు అన్నారు.

## జగన్‌కు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్

-మొదటిపేజీ తరువాయి

కూటమి భావిస్తోంది. ఇవాళో, రేపో అధికారికంగా అభ్యర్థి పేరును ప్రకటించాలనుకుంటోంది. ఈ క్రమంలో.. పోటీ లేకుండా చూడాలని ఎన్డీయే కూటమి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇప్పటికే.. రాజ్‌నాథ్ సింగ్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు విపక్ష నేతలకు ఫోన్ చేసి మాట్లాడారు. అయితే వాళ్ల నుంచి సానుకూల స్పందన లభించనట్లు సమాచారం. ఈ క్రమంలో వైయస్‌ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్‌కు ఫోన్ చేసి రాజ్‌నాథ్ మద్దతు కోరారు. ఈ అంశంపై పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం చెబుతామని వైయస్ జగన్ బదులిచ్చినట్లు సమాచారం.

## స్త్రీ శక్తి పథకం..


## 2.62 కోట్ల మంది మహిళలకు ఇచ్చిన కానుక

**అమరావతి :** స్త్రీ శక్తి పథకం ౕ రాష్ట్రంలోని 2.62 కోట్లు మంది మహిళలలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన కానుక అని రాష్ట్ర మహిళా అభివృద్ధి %-% శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని 2.62 కోట్ల మహిళల గౌరవార్థం 79 వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఇచ్చిన కానుక అన్నారు. ఈ పథకం రాష్ట్రంలో విజయవంతంగా అమలు అవుతున్నదని, రోజుకి దాదాపు 25 లక్షల మంది మహిళలు ఐదు రకాల ఆర్.టి.సి. బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారని ఆమె తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు 50 శాతం మంది మహిళలే ఉన్నారని, వారి అభ్యున్నతిని, సంక్షేమాన్ని కాంక్షిస్తూ మరియు వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో 'స్త్రీ శక్తి' పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడం జరుగుచున్నదన్నారు. అ౯ ఖఖీఇ కి ఉన్న మొత్తం బస్సుల్లో దాదాపు 74 శాతం అంటే 8,458 బస్సుల్లో రాష్ట్రంలోని మహిళలు, ట్రాన్స్జండర్లు, బాలికలు రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని చంద్రన్న ప్రభుత్వం కల్పించిందన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకునే వెసులుబాటు మహిళలకు కలుగుతుందని, గ్రామీణ ప్రాంత మహిళలు, బాలికలు పట్టణాల్లో ఉన్నత చదువులు, ఇతర ఉద్యోగాలు చేసుకునే అవకాశం లభించిందన్నారు. రోజు వారీగా పనిచేసుకునే మహిళలకు, చిన్నపాటి మహిళా ఉద్యోగస్థులకు, విద్యార్థినులకు, చిరువ్యాపారులకు ఈ ఉచిత బస్సు ప్రయాణం వల్ల ప్రయాణ ఖర్చుల భారం తగ్గిపోయిందన్నారు. ఈ స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయడం వల్ల ప్రతి కుటుంబానికి ప్రయాణ ఛార్జీల రూపంలో నెలకు రూ.2000 నుంచి రూ.3000 వరకు ఆదా అవుతుందన్నారు.

# పి జి ఆర్ ఎస్ అర్జీలకు సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలి.

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, మరియు టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్**



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 18 ప్రజా జ్యోతి** పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు పీలేరు టౌన్ పరిధిలోని బాలాజీ నగర్ అజంతా వీధికు చెందిన ఎస్.భాషా సాహెబ్ తనకు రెండు చెవులు వినపడని, తనకు వినికిడి యంత్రాన్ని మరియు వికలాంగుల పెన్షన్ ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. వాల్మీకిపురం కు చెందిన హెచ్ .రామచంద్ర హెచ్.చిన్నప్ప తనకు కలిగిరి మండలం గుండ్లూరు నందు ఖాతా నెంబర్ 1655 నందు 1484/1ఏ నందు ఒక ఎకరా భూమి కలదని అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం డబ్బులు వాల్మీకిపురం మండలం మంచూరు గ్రామస్తులైన రామేశ్వర స్వామి అకౌంట్ నందు జమ కావడం జరుగుతున్నదని ఈవిషయాన్ని పరిశీలించి పీఎం కిసాన్ పథకం డబ్బులు ఇప్పించ వలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు .కె.వి పల్లి మండలం మారెళ్ళ గ్రామపంచాయతీ పరిధిలోని పిచ్చా వాండ్ల పల్లి కు చెందిన రెడ్డప్ప లేట్ వెంకటప్ప తనకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 4000 రూపాయలు వస్తున్నదని, నాకు కుడి చెయ్యి లేదని కూలి పనులు చేసుకొనుటకు కష్టంగా ఉందని నాకు వికలాంగుల కోటా కింద పింఛన్ ఇప్పించ వలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పిర్యాదుదారులకు బాసటగా నిలవండి

**బాధితుల సమస్యలను చట్టపరిదిలో పరిష్కరించాలి**

**పోలీసు అధికారులను ఆదేశించిన, జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారు.**



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 18 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారు.సోమవారం ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, పిర్యాదు దారులకు బాసటగా నిలవాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపించాలని, ఎస్పీ గారు పోలీసు అధికారులను ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ గారు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని, జిల్లా ఎస్పీ శ్రీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు తెలిపారు. ప్రజలకు ముఖ్య గమనిక జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారి ఆదేశాల మేరకు, నేటి నుండి ప్రజలకు పోలీసు అవగాహన కార్యక్రమ వివరాలు, జిల్లా పోలీసు అధికారిక ప్రకటనలు. ప్రతి రోజూ సాయంత్రం 4 గంటల నుంచి 4:30 గంటల వరకూ, ఏదో ఒక సమయంలో, రాజంపేట. వారి ద్వారా (అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) రేడియో 89.6 ద్వారా ప్రసారం కానున్నాయి. ఈ క్రింది లింక్ ద్వారా. రేడియో యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని వినవచ్చు. అన్నమయ్య పోలీస్

# గణపతి నవరాత్రులు సందర్భంగా కమిటీ సభ్యులు తప్పనిసరిగా ఈ క్రింది వాటిని పాటించాలి.

**పోలవరం ఎస్సై ఎస్ ఎస్ ఎస్ పవన్ కుమార్**




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 18** ఉన్నత అధికారి ఆదేశాల మేరకు గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రజలు, దేవాలయ కమిటీలు, యువకులు మరియు పెద్దల బృందాలు కింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించవలసిందిగా తెలియజేయబడుచున్నది. గణపతి మండపం ఏర్పాటు చేసి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలంటే ముందుగానే పోలీసుల నుండి అనుమతి తీసుకోవాలి.విగ్రహం ఎత్తు, వెడల్పు, ఎన్ని రోజుల పాటు పూజ జరుగుతుంది, విగ్రహం తొలగించే తేదీ, నిమజ్జనం తేదీ, నిమజ్జనం స్థలం, ఊరేగింపు వివరాలు, పాల్గొనేవారి సంఖ్య, నిర్వాహకుల పూర్తి పేర్లు, చిరునామాలు, ఆధార్ నంబర్లు సమర్పించాలి.నిర్వాహకులు ఒక అఫిడవిట్ ఇచ్చి తమ బాధ్యతలు స్వీకరించాలి.నిర్వాహకుల బాధ్యతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మండపంలో కనీసం ఇద్దరూ ఎప్పటికప్పుడు భద్రత కోసం ఉండాలి.అగ్ని ప్రమాదాలు, దొంగతనాలు జరగకుండా జాగ్రత్త వహించాలి. మండపంలో విలువైన వస్తువులు ఉంచరాదు. విద్యుత్ లైటింగ్/సౌండ్ సిస్టమ్ వాడాలంటే విద్యుత్ శాఖ లైన్‌మెన్ నుండి సర్టిఫికెట్ తీసుకోవాలి.నేరుగా విద్యుత్ స్థంభాల నుండి లైన్ తీసుకోవడం నేరం.పెద్ద స్టేజ్‌లు ఏర్పాటు చేస్తే ఆర్ బి శాఖ అనుమతి తప్పనిసరి.అసభ్య నృత్యాలు, అనుచిత సాంస్కృతిక కార్యక్రమాలు, హిజ్రాల ప్రదర్శనలు అనుమతించబడవు. వివాదాస్పద ప్రైవేట్ ప్రదేశాలు, రహదారులు , ప్రభుత్వ భవనాలు వద్ద మండపాలు పెట్టరాదు. ప్రైవేట్ ప్రదేశంలో మండపం పెడితే యజమాని (ఎన్.ఓ.సి) నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లేదా పంచాయతీ అనుమతి తీసుకోవాలి.బలవంతపు విరాళాలు, రోడ్లపై డబ్బులు వసూలు చేయడం కఠినంగా నిషేధం.మండపాల వద్ద, ఊరేగింపులో గానీ, గుంపులుగా గానీ, వ్యక్తిగతంగా గానీ, నేరుగా గానీ లౌడ్ స్పీకర్లలో గానీ రెచ్చగొట్టే రాజకీయ వ్యాఖ్యలు, జాతిరాజకీయ విద్వేషాలు చెలరేగే విధంగా వ్యాఖ్యలు చేయడం, వాటిని ప్రోత్సహించడం నేరం. అలాంటి వారిపై కేసులు నమోదు చేసి హిస్టరీ షీట్లు తెరవబడును.కోడి పందేలు, పేకాట, గుండాట వంటి జూద క్రీడల నిర్వాహకులు, పాల్గొనూ వారిపై కొత్త క్రిమినల్ చట్టం ప్రకారం ఆర్గనైజ్డ్ క్రైమ్ కేసులు నమోదు చేయబడును.ప్రతి మండపంలో 1 లేదా 2 సీసీ కెమెరాలు తప్పనిసరిగా అమర్చాలి.ఆ లైవ్ ఫుటేజీ నియమిత కానిస్టేబుల్ మొబైల్‌కి పంపేలా ఏర్పాటు చేయాలి.మండప అనుమతి సంఖ్యను లామినేట్ చేసి, ఎప్పటికప్పుడు కనిపించేలా మండపంలో వేలాడదీయాలి. పందిరి వద్ద గానీ, ఊరేగింపులో గానీ డి.ఎస్.పి గారి మైక్ అనుమతి పొందకుండా ఎటువంటి లౌడ్ స్పీకర్లు, సౌండ్ సిస్టమ్స్ వాడరాదు.నిమజ్జనం నిమజ్జనం జరగబోయే నది, వాగు, కాలువ లేదా చెరువు పేరు ముందుగానే అనుమతి దరఖాస్తులో తెలపాలి.ఒకసారి నిమజ్జనం తేదీ పోలీసులకు తెలిపి అనుమతి పొందిన తర్వాత, దానిని మార్చడానికి అనుమతించబడదు. ఊరేగింపు ఉంటే పూర్తి వివరాలు ముందుగానే పోలీసులకు ఇవ్వాలి. ఆన్‌లైన్/మాన్యువల్ అప్లికేషన్ ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుంది. మండలంలోని నిర్వాహకులందరికి ఒక సమావేశం త్వరలో ఏర్పాటు చేయబడుతుంది. తేదీ వాట్సాప్ గ్రూపుల ద్వారా తెలియజేయబడుతుంది. అందరూ నియమాలు పాటించి, మీ భద్రతకే ప్రాధాన్యతనిస్తూ ఆనందంగా గణపతి నవరాత్రులు జరుపుకోగలరని కోరుకుంటున్నాము .మీ భద్రతే మా పండుగ.

## జనవాణి కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** మంగళగిరి లో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ఆమదాలవలస నియోజకవర్గం ఇంచార్జి పే డా డ రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెలిమర్ల శాసన సభ సభ్యురాలు లోకం మాధవి తో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. పేదల కోసమే జనసేన పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు.

## రేపు వైయస్ జగన్ అన్నమయ్య జిల్లా పర్యటన



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 18 ప్రజా జ్యోతి** రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి సోదరుడి కుమారుడి వివాహ రిసెప్షన్‌లో పాల్గొననున్న వైయస్ జగన్ ఉదయం 11.30 గంటలకు రాజంపేట చేరుకోనున్న జగన్.ఆకేపాటి ఎస్టేట్స్‌లో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి సోదరుడు అనిల్‌కుమార్ రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్‌లో పాల్గొననున్న వైయస్ జగన్

## పాత నూతనగూడెం గ్రామంలో వినాయక స్వామివారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 18** పోలవరం మండలం పాత నూతన గూడెం గ్రామంలో వినాయక స్వామివారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ సీతారామలయం కమిటీ ఆధ్వర్యంలో గణపతి హోమం జల్లేపల్లి సూర్యనారాయణ సత్య నారా యణమ్మ దంపతుల చే పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ఆవరణలో భారీ అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జల్లేపల్లి బ్రహ్మయ్య, తైలం సత్తిబాబు, జల్లేపల్లి రాంబాబు, లక్ష్మణరావు, సీతారామయ్య, వెంకటేశ్వరరావు, తిరుమల శెట్టి బుజ్జి రాంబాబు, శ్రీను, బాబ్జి కృష్ణమూర్తి, సతీష్ కార్తీక్ శ్రీరామ్ యు వనాస్ త్రినాథ్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యర్రగుంట్ల నూతన సీఐగా విశ్వనాధ్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**వైఎస్ఆర్ కడప జిల్లా ఆగస్టు 18 ప్రజాజ్యోతి** యర్రగుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విశ్వనాధ్ రెడ్డి ఈరోజు బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిఐ నరేష్ బాబు జమ్మలమడుగు బదిలీపై వెళ్లారు. పదవి బాధ్యతలు స్వీకరించిన సిఐ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకై కృషి చేస్తానని అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు మట్కా పేకాట క్రికెట్ బెట్టింగ్ పై ఉక్కు పాదం మోపుతామన్నారు రాబోయే వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు.ఎస్ఐ నాగ మురళి పోలీస్ సిబ్బంది నూతన సిఐ కి ఘన స్వాగతం పలికారు అనంతరం నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపారు

## గృహప్రవేశ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు.



**వైయస్సార్ కడప జిల్లా ఆగస్టు 18 ప్రజా జ్యోతి** కడప నగరం ప్రకృతి నగర్ లో గడికోట నాగ బసిరెడ్డి కుమారుడు నాగేందర్ రెడ్డి నూతన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ లు గడికోట ప్రభాకర్ రెడ్డి గడికోట జనార్దన్ రెడ్డి,జడ్పిటిసి మాసన వెంకటరమణ పెద్దిరెడ్డి గంగిరెడ్డి వైయస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ మురళీధర్ రెడ్డి మాజీ సర్పంచ్ రాజారెడ్డి గడికోట రామ సుబ్బారెడ్డి గడికోట మహేశ్వర్ రెడ్డి గడికోట యోగాంజలి రెడ్డి కనపర్తి చెన్నారెడ్డి గడికోట చెన్నారెడ్డి అయోధ్య పురం పవన్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు 50% రిజర్వేషన్లు కల్పించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం కార్యక్రమం విజయవంతం

బహుజన సమాజ్ పార్టీ

జిల్లా అధ్యక్షులు యుగంధర్ అబ్బవరం




**అన్నమయ్య జిల్లా ఆగస్టు 18 ప్రజా జ్యోతి** రాష్ట్రవ్యాప్తంగా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు బందెల గౌతమ్ కుమార్ గారి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యుగంధర్ గారిఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యుగంధర్ అబ్బవరం మాట్లాడుతూ బీసీలకు వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో 50% శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఈరోజు మెమోరండం ఇవ్వడం జరిగింది. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని బీసీలకు రాజ్యాధికారం బహుజన్ సమాజ్ పార్టీ ద్వారానే సాధ్యమని తెలియజేశారు, బీసీల కోసమే ఈ దేశంలో ఈ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీ పనిచేస్తుందని అందుకే ఈ రాష్ట్రంలో ఉన్న బీసీలందరూ ఏకతాటిపై వచ్చి బహుజన్ సమాజ్ పార్టీని ఆదరించి బెహన్ కుమారి మాయావతిని ప్రధానమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వైజర్ బుసపోగుల ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి పెదవీటి నరసింహులు, రాయచోటి అసెంబ్లీ అధ్యక్షులు అబ్బవరం నాగేశ్వర్, మహిళా నాయకులు ప్రియా, రూప బి.ఎస్.పి,కార్యకర్తలు పాల్గొన్నారు.జై భీమ్ జై భారత్

# పేదల కాలనీల సమస్యలు పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా






**బద్వేల్ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి న్యూస్)** భారతకమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని పేదలు నివాసమున్న కాలనీలలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మార్కెట్ యార్డు వద్ద నుంచి ర్యాలీగా మున్సిపల్ కార్యాలయం వరకు వెళ్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.శివకుమార్ మాట్లాడుతూ పట్టణ శివారు ప్రాంతాలైన సుందరయ్య కాలనీ, ఐలమ్మ కాలనీ, జ్యోతి బస్ కాలనీ మరియు తదితర కాలనీలు ఏర్పడక మునుపు ఆ ప్రాంతాలన్నీ నివాసానికి యోగ్యం కాకుండా ఉండి రాళ్లురప్పలు,కొండతిప్పలు,విష సర్పాలు సంచరిస్తున్న అడవిని తలపిస్తున్న ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన పేదలందరూ గుడిసెలు వేసుకొని అక్కడే స్థిరనివాసాలు ఉంటూ కూలీనాలీ చేసుకుని దాదాపు 25సంవత్సరాలపైబడి అసౌకర్యాల నడుమ మౌలిక వసతులు లేకున్నప్పటికీ అనేక ఇబ్బందులను ఎదుర్కొనొచ్చు జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం బద్వేలు పట్టణం దినదినాభివృద్ధి జరుగుతున్న నేపథ్యంలో సదరు కాలనీలలో కూడా నివాసాలు ఉండే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నప్పటికీ మున్సిపాలిటీ నుంచి నూతనంగా నిర్మించుకొని కాపురాలు ఉంటున్న ఇండ్లకు మున్సిపాలిటీ ద్వారా ఇంటి డోర్ నెంబర్లు వేసి పన్నులు వేయకపోవడంతో కరెంటు మీటర్లు కావాలన్నా, గృహ నిర్మాణ శాఖ ద్వారా పక్కా బిల్డింగులు పొందాలన్నా తదితర ప్రభుత్వ పథకాలకు అర్హత పొందాలన్నా అనేక ఇబ్బందులను ఎదుర్కొనుచున్నారు. శివారు ప్రాంతాల్లో ఉన్న కాలనీలకు బ్రహ్మ సాగర్ మంచినీటి పైపులైను వేయకపోవడంతో మంచినీరు కొరకు అనేక అవస్థలు పడుతున్నారని, నివాసమున్న వారందరికీ 200/- రూపాయలకే బ్రహ్మ సాగర్ మంచినీటి కుళాయి కనెక్షన్ మంజూరు చేయాలని పెరుగుతున్న పట్టణ జనాభా, విస్తీర్ణం దృష్ట్యా పట్టణ జనాభా కు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించుటకు అవసరమైన చర్యలను చేపట్టాలని మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో వెలగని వీధి దీపాలను గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని, పేదలు నివసించే కాలనీలలో రోడ్లకు అడ్డంగా మొలచిన కంపచెట్లను తొలగించాలని, మున్సిపాలిటీ పరిధిలో గల అన్ని వార్డులలో మురుగునీటి పారుదల కొరకు సమగ్రమైన శాశ్వతమైన ప్లాన్ రూపొందించి కాలువల నిర్మాణం చేపట్టాలి. రానున్న వర్షాకాలా దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ పూడికతీత పనులు చేయుటకు అవసరమైన చర్యలను చేపట్టాలని తదితర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన కమిషనర్ ఒక వారం రోజుల్లోపు కాలనీలలో పర్యటించి సమస్యల పరిష్కారానికి తగిన కృషి చేస్తానని తెలియజేశారు. కమిషనర్ గారు స్పందిస్తూ మూడు రోజుల్లో కాలనీ పర్యటన చేసి సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ అమలు కాకపోతే పెద్ద ఎత్తున ప్రజల్ని సమీకరించి సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణకార్యదర్శి కె, శ్రీను కమిటీ సభ్యులు ముడియం చిన్ని, షేక్ మస్తాన్ షరీఫ్, పసుపుల మోక్షమ్మ,సగిలి రాయప్ప,ఖైరున్ బీ,శాఖా కార్యదర్శులు షేక్ మస్తాన్ బీ,మూరా ప్రసాద్, బాలమ్మా. కొండయ్య పార్టీ కార్యకర్తలు గంపసుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు. పాతిమ, చంద్రకళ బాలస్వామీ, మాదవి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ హామీల అమలుకు కృషి చేయండి.

-ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి యుటిఎఫ్ వినతి.



**బద్వేల్ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి న్యూస్)** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేయాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి యుటిఎఫ్ కడప జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. సోమవారం ఉదయం యుటిఎఫ్ నేతలు పులివెందులలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని ఆయన గృహంలో కలిసి విద్యారంగం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంతో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలను ఇచ్చిందన్నారు. కూటమి పెద్దలు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరించారన్నారు. ప్రభుత్వం కొలువై ఏడాదికాలం దాటినా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టిసారించలేదన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను ఆరు నెలల్లోగా చెల్లిస్తామన్న ప్రభుత్వం కేవలం 6000 కోట్ల రూపాయల మాత్రమే చెల్లించిందన్నారు. ఇంకా 20వేల కోట్ల రూపాయలకు పైగా బకాయిలు చెల్లింపులకు నోచుకోలేదన్నారు. 12వ పిఆర్సీ అమలులో తీవ్ర జాప్యం జరుగుతున్నదని పేర్కొన్నారు. తక్షణం పిఆర్సీ కమిషన్ నియమించేందుకు చర్యలు తీసుకోవాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని కోరారు. నాలుగు డిఏలు పెండింగ్ లో ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వాటిని ప్రకటించకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు పెరిగిన ధరలతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న పాలకులు ఆ వైపుగా ఆలోచనే చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ ను అమలు చేసి అన్ని కేడర్ల ఉపాధ్యాయులకు ప్రమోషన్లను చేపట్టాలని, హై స్కూల్ ప్లస్ లను కొనసాగిస్తూ, వాటిలో ఖాళీగా ఉన్న పీజీటీ పోస్టులను తక్షణం భర్తీ చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో కొస్తే ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాల్లో భాగస్వాములు చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మేటివ్, సమ్మేటివ్ అసెస్మెంట్ విధానం విద్యార్థులను పరీక్షించే విధంగా కాకుండా ఉపాధ్యాయుల సహనాన్ని పరీక్షించే విధంగా ఉన్నాయని, కావున పాత పద్ధతిలోనే పరీక్షలు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన అసెస్మెంట్ బుక్లెట్ విధానం వల్ల ఉపాధ్యాయుల బోధనకు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్నదన్నారు. విద్యార్థుల స్థాయికి మించిన ప్రశ్నాపత్రము, పరీక్షల నిర్వహణ విధానం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ విద్యా రంగం గందరగోళంగా తయారైందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంకు సమాంతరంగా తెలుగు మీడియాన్ని కొనసాగించాలని, పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు అభీష్టం మేరకు మాధ్యమాన్ని ఎంపిక చేసుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు. ఉపాధ్యాయులకు అంతర్ జిల్లా బదిలీలను నిర్వహించడంతోపాటు, మండల విద్యాశాఖ అధికారులకు బదిలీలను చేపట్టాలన్నారు. డిఇఓ పూల్ లో ఉన్న భాషోపాధ్యాయులకు, పీఈటీలకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. జీవో 302 ను పునరుద్ధరించి గతంలో ఉన్న విధంగానే జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్లు చేపట్టాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, కేజీబీవీ పాఠశాలల్లో పార్ట్ టైం పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది జీతాల చెల్లింపుకు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఆర్థిక సమస్యల వల్ల సమస్యల పరిష్కారం జాప్యం జరుగుతున్నదని, ముఖ్యమంత్రి తో, విద్యాశాఖ మంత్రి తో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ.డి.దేవదత్తం, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బారు దుకాణాలకు నోటిఫికేషన్ వెలువడింది :

ప్రోహిబిషన్ ఎక్సైజ్ సీఐమద్దాల శ్రీనివాస్.



**పాలకొల్లు ఆగస్టు 18 ప్రజాజ్యోతి ప్రతినిధి :** సెప్టెంబర్ ఒకటవ తారీకు నుండి ప్రారంభం అయ్యే నూతన బార్ పాలసీ మూడు సంవత్సరాలకు 2025 నుండి 2028 వరకు సంబంధించి పాలకొల్లు పట్టణానికి ఓపెన్ కేటగిరీ లో ఆరు బార్ దుకాణాలకుగాను నోటిఫికేషన్ వెలువడిందని పాలకొల్లు ప్రోహిబిషన్ ఎక్సైజ్ సిఐ మద్దాల శ్రీనివాస్ సోమవారం తెలియజేశారు.అలాగే ఈ నెల 26 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ధరఖాస్తు చేసుకోవచ్చు అని పేర్కొన్నారు. ఒక్కొక్క దరఖాస్తునకు రుసుము రూ 500000,గాను రూ 10000 అప్లికేషన్ ప్రాసెసింగ్ రుసుముగా ప్రభుత్వం వారు నిర్ణయించారని తెలిపారు.డ్రా లో బార్ దక్కించుకున్న వారికి ఓపెన్ కేటగిరీ బార్ కి 5500000 సంవత్సర రుసుముగా నిర్ణయించడమైనదని తెలియజేశారు.అంతేకాకుండా ఈ పాలసీలో బారు అనుమతి పత్రం (లైసెన్స్) పొందిన వారు ఉదయం 10 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు బారుద్వారా వ్యాపారం నిర్వహించుకోవచ్చునని తెలియజేశారు.ముఖ్యంగా బారు లైసెన్స్ రుసుము వాయిదాలను ఆరు వాయిదాలలో చెల్లించుకోవచ్చునని తెలిపారు,బారు అనుమతులకు ప్రయత్నించేవారు ఏవైనా సందేహాలు ఉంటే పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్లో తెలుసుకోవచ్చునని కాగా పాలకొల్లు అర్బన్ ఏరియాలో గీత కులాల ( గౌడ)కు ఒక బారు కేటాయించబడిందని( రిజర్వ్ )తెలియజేశారు

## అర్హులకు ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని తాసిల్దార్ కు అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు కు వినతి



**గుంతకల్లు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** అర్హులకు ఇల్లు స్థలాలు మంజూరు చేసి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కమిటీ సభ్యులు టి. రామాంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ రమాదేవికి వినతిపత్రం ఇచ్చారు. సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ గుంతకల్లు మండలంలోని గ్రామాలలోని కూలి పనులు చేసుకునే ప్రజలు ఇండ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఎమ్మెల్యేకు,ఆర్డీవోకు, తాసిల్దార్ కు వినతి పత్రాలు ఇచ్చిన కూడా ఇంతవరకు ఇల్లు స్థలాలు మంజూరు చేయలేదని, కూటమి ప్రభుత్వం ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అలాగే సూపర్ సిక్స్ లో భాగమైన మహిళలకు 1500 ఇస్తామన్న పథకాన్ని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కులీ సంఘం నాయకులు జక్కన్న, అబ్దుల్లా, రాజాశేఖర్,బషీర్, మహిళా నాయకురాలు కుమారి, సుజాత,సృజన,చిన్న సుజాత, జహీరా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఆశిష్ లాల్ జన్మదిన వేడుకలు



**తాళ్లపూడి, ఆగస్టు18, ప్రజాజ్యోతి న్యూస్** రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె. ఎస్. జవహర్ తనయుడు రాష్ట్ర తెలుగు యువత ఉపా ధ్యక్షుడు కొత్తపల్లి. ఆశిష్ లాల్ జన్మదిన వేడుకలు సోమవారం కొవ్వూరు నివాసంలో అత్యం త ఘనంగా నిర్వహించారు. తండ్రి జవహర్ మరియు బంధుమిత్రులు నాయకులు, కార్యకర్తలు నడుమ భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆశిష్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలనుఅధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తాళ్ల పూడి మండల నాయకులు ఆత్కూరి రాంబాబు జిల్లాతెలుగు యువత నాయకులు నామా. సురేంద్ర కుమార్, సిద్ధన.రాధాకృష్ణ, బోడపాటి. కాశీవిశ్వనాథం మల్లిపూడి .రాంబాబు కొప్పాక. పోసియ్య, కొప్పాక. నరసయ్య, మెరిపోవెంకటరావు, ఆకుల.లావణ్యలక్ష్మి,కొడమంచిలి .ఇమ్ము, తిగిరిపల్లి. వినోద్ కుమార్, పెంటా సతీష్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశిష్ లాల్ మాట్లాడుతూ తనపై అభిమానంతో తన జన్మదిన వేడుకకు విచ్చేసి ఆశీర్వదిం చిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజే సుకుంటున్నానని తెలిపారు

## అధిక వర్షాల కారణంగా రైతులకు పలు సూచనలు చేసిన ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు



**తాళ్లపూడి, ఆగస్టు18, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పు గోదావరి జిల్లాలో గత కొద్దిరోజులగా కురుస్తున్న వర్షా ల ప్రభావం వివిధ దశలలో ఉన్న వరి పంటలను పరిశీలిం చేందుకు సోమవారం జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్ర వేత్తలు డా.చల్లా.వెంకటనరసింహరావు, డా.మానుకొండశ్రీనివాస్, మార్టేరు.శాస్త్రవేత్త డా. సి హెచ్ శ్రీనివాస్ లు తాళ్లపూడి మండ లం లోతిరుగుడుమెట్ట,పెద్దేవం, నల్లమిల్లిపాడు, మలకపల్లి, అన్నదేవరపేట గ్రామాలను స్థానిక వ్యవసాయ అధికారిణి జి. రుచిత మరియు రైతులతో కలిసి పంట పొలాలను క్షేత్రస్థా యిలో పరిశీలించారు ఈ సందర్భంగా డా.నరసింహరా వుమాట్లాడుతూ, ప్రస్తుతం వర్షపాతం సాధారణ స్థితి లోనే వున్నదనీ, ఎక్కడా కూడా పంట ముంపుకు గురి కాలేద న్నారు. ఈ వర్షాలు పంట ఎదు గుదల కు దోహదం చేయడమే కాక, కొన్ని ఆకు ముడత,ఆకు నల్లిపురుగులుకొట్టుకుపోతాయని రైతులు ఆందోళన చెందవలసిన పని లేదన్నారు. ముంపునకు తాత్కాలికంగా గురి అయినప్పటికీ, వెంటనే నీరు బయటకు పోయే పరిస్థితి ఉందన్నారు.ఒకవేళ పంట ముంపునకు గురి అయితే వాటి నివారణకు ఏ ఏ మందులు పిచికారి చేయాలో రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు షేక్ అసిఫా, సి హెచ్ మనీషా, వి ఆర్ ఓ సంతోష్, రైతులు నామన .దుర్గారావు ,మద్దూకూరి. రమణారావు, బోడపాటి.వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు

# మాతంగ ధర్మ ప్రబోధక్ కొరకు దరఖాస్తు కోరడమైనది



శ్రీ మాతంగ మహాపీఠం గురూజీ స్వామి

**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండల దేవర చెరువు గండి రోడ్డు శ్రీ మాతంగ మహాపీఠం గురూజీ స్వామి పత్రికా ప్రకటన ఉమ్మడి జిల్లాల్లో శ్రీ మాతంగి మహాపీఠం ఆధ్వర్యంలో మండలానికి ఒకరు మాతంగ ధర్మ ప్రబోధక్ కులం వ్యవస్థను బలోపేతం కొరకు దరఖాస్తు కోరడమైనది. ఆసక్తి గల మాదిగ యువతీ, యువకులకు, పదో తరగతి లేదా అంతకు పై చదువుకునే ఉన్న, దైవభక్తి, ధార్మిక దేశభక్తి కలిగిన వారి కోసం గొప్ప అవకాశం, చేయవలసిన పని ఆచార ,సంస్కృతి, అభివృద్ధి పనిచేయడానికి మండల ధర్మ ప్రబోధకులుగా శ్రీ మాతంగ మహాపీఠం ఆధ్వర్యంలో గ్రామ, గ్రామాన, ధార్మిక చైతన్యపరిచే కార్యక్రమం కు శ్రీకారం చుట్టారు. ఈ ధర్మ ప్రబోధక్ కు ప్రతినెల వారి సేవను గుర్తించి గౌరవ వేతనం, టిఎ , డి ఎ, ఇవ్వడం కాకుండా, ప్రతి సంవత్సరం వేతనం పెంచుతూ పోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ఈనెల 28 శ్రీ మాతంగి మహాముని జయంతి నాడు ఋషి పరంపరమైన వంటి పూజా ,సందేశం ఉంటుంది. ఈ ధర్మ ప్రబోధకులు చేయవలసిన ముఖ్య కార్యక్రమాలు యువతీ యువకులకు తమ కులం , చరిత్ర, కులం, గొప్పతనము, ఆచార్య, వ్యవహారాలు, ధార్మిక నిరాహారతి, ఉండే విధంగా సమాజంలో ధార్మిక చైతన్యం, తీసుకుని రావాలి మహా పీఠం స్వామీజీ తెలిపారు. ఇంటర్వ్యూ జరుగు స్థలం దేవర చెరువు, గండి రోడ్డు శ్రీ మాతంగ మహాపీఠం లక్కిరెడ్డిపల్లి ఇంటర్వ్యూ హాజరైన వారికి భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుంది. సంప్రదించవలసిన వారు మద్దిరేవుల రామాంజనేయులు సెల్ నెంబర్: 9177684226

# సోమవారం నాడు ప్రజా విజ్ఞప్తుల రోజున జిల్లా కలెక్టర్ గారికి దివ్యాంగుల పెన్షన్ల తొలగింపు పత్రాలను పున : పరిశీలించి, తమ సమస్యల గురించి తెలియజేశారు.



**ఆగస్టు 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ఈ సందర్భంగా రాష్ట్ర దివ్యాంగ నాయకుడు ఆవుల నాగేంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల పెన్షన్లు 7,22,000 వేల మందికి ఇస్తున్నారు, తొలగించిన 1,08,000 వేల పెన్షన్లను మరల పునః పరిశీలించి అర్హత కలిగిన దివ్యాంగులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, అనర్హత (%ఖీూఖజు%) కలిగిన దివ్యాంగుల పెన్షన్లను రద్దుచేసి సర్టిఫికెట్లు మంజూరు చేసిన డాక్టర్ల మీద కేసులు పెట్టి జైలుకు పంపే విధముగా చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఎక్కువ శాతం పేదరిక కుటుంబాల్లో జన్మించి దయనీయ స్థితిలో , కష్టాలతో, ఆర్థిక ఇబ్బందులతో కూలి పనులు కూడా చేసుకోలేని నిర్భగ్యులం , గడచిన సంవత్సర కాలంలో దివ్యాంగుల సంక్షేమం కోసం ఏ ఒక్క పథకాన్ని అయినా అమలు చేశారా, కనీసం రాష్ట్ర స్థాయిలో ఉన్న దివ్యాంగుల సంక్షేమాభివృద్ధి కొరకు సాధ్యాసాధ్యాలను గూర్చి అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారా అని పెన్షన్ మీద బ్రతికే దివ్యాంగుల కుటుంబాలకు గొడ్డలి పెట్టు లాగా, కాలకోట విషయాన్ని కడుపులో పెట్టుకొని, కూటమి ప్రభుత్వం దివ్యాంగుల కుటుంబాలకు కడుపుకోతను మిగిల్చింది. అలాగే దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ గా కూటమి ప్రభుత్వం ప్రతిపాధించిన నారాయణస్వామిని హెచ్చరిస్తా ఉన్నాము దివ్యాంగుల సమాజం గూర్చి మాట్లాడేటప్పుడు విజ్ఞతతో మాట్లాడేది నేర్చుకో, నీవు చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసే సరికే దివ్యాంగుల కడుపుకోతల ఆర్తనాధాలు నీకు స్వాగతం పలుకుతాయనీ గుర్తుంచుకొండి అని ఆయన అన్నారు.

# రీ వెరిఫికేషన్ పేరుతో అర్హులైన వికలాంగులు పింఛన్లను తొలగించడం సబబు కాదు



**గుంతకల్లు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో దాదాపుగా 390 అర్హులైన వికలాంగుల పింఛను రీ వెరిఫికేషన్ పేరుతో పెన్షన్లను తొలగించడం సబబు కాదు అని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సోమవారం గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ కి సిపిఐ నాయకులు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ఉన్న వికలాంగుల కు పింఛన్లను రీ వెరిఫికేషన్ పేరుతో గుంతకల్లు పట్టణంలో 390 మందికి తొలగించడం జరిగింది.అర్హులైన వికలాంగు లకు అన్యాయం జరుగుతుం దని కావున రీ వెరిఫికేషన్ పేరుతో పెన్షన్లను తొలగించడం వలన వారికి తీవ్ర అన్యాయం జరుగుతుంది కావున ఉన్న తాధికారులు వెంటనే స్పందించి వికలాంగులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే పట్టణంలో ఉన్న హనుమాన్ సర్కిల్ కూడలి ప్రాంతంలో ఉన్న ఉరవకొండ రోడ్డు బళ్లారి రోడ్డు ఆలూరు రోడ్డును వెడల్పు చేసి. రోడ్లకు ఇరువైపులా వీధి దీపాలు ఏర్పాటు చేసి. సుంద్రీకరణంగా రోడ్లనురూపుదిద్దాలని,ధోనిముక్కల రోడ్డు మధ్యలో డివైడర్స్ ను ఏర్పాటు చేయాలని,బీటీ పకీరప్ప కాలనీ నందు త్రాగు నీరు సక్రమంగా రావడం లేదు కొన్ని ప్రాంతాలలో నీటి కొళాయిలు ఉన్న నీరు రావడంలే దని మరియు ధోనిముక్కల మెయిన్ రోడ్ లో వాటర్ పైప్లైన్ లీకేజీ వలన నీరు వృధాగా పోతుందని.రోడ్లకి ఇరువైపులా వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, 26 వా వార్డు నందు రోడ్లు ఏర్పాటు చేసి మురికి కాలువలను ఏర్పాటు చేయాలని పలు అంశాలను పరిష్కారం చేయాలని కమిషనర్ దృష్టికి సిపిఐ నాయకులు తీసుకెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్.జిల్లా సమితి సభ్యులు బి.మహేష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే.దేవేంద్ర,ప్రజా నాట్యమండలి పట్టణ కార్యదర్శి పుల్లయ్య,కత్తిశీన, మధుబాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో కృష్ణమోహన్.



**ఆచంట ఆగస్టు 18 ప్రజాజ్యోతి న్యూస్ :** స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తో ఎంపీడీఓ బి కృష్ణ మోహన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలు పై సమీక్ష నిర్వహించి తగిన ఆదేశాలు జారీ చేశారు,గోదావరి వరద,భారీ వర్షాలు పై ప్రజలను అప్రమత్తం చేయాలని అవసరం మేరకు పునరావాస కేంద్రాలు గుర్తించి రెవెన్యూ శాఖ తో సమన్వయం చేసుకుని పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. త్రాగునీటి సరఫరా పారిశుధ్యం సక్రమ నిర్వహణ, స్వమిత్వ సర్వే పురోగతి కౌశలం, సిటిజెన్ ఈ కే వై సి,పి 4 సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన బర్త్ డెత్ సర్టిఫికెట్స్ జాప్యం లేకుండా జారీ చేయాలని, సచివాలయం సిబ్బంది విధుల్లో నిమగ్నం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు, ఈ సమావేశంలో ఏఓ పూర్ణ బాబ్జీ, డిప్యూటీ ఎంపీడీఓ బులి సూరన్న కార్యదర్శులు హనుమంత రావు నాగ బాబు వెంకటేశ్వర రావు దుర్గా ప్రసాద్, జానకి ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ముద్దాయికి రెండు సంవత్సరాల జైలు శిక్ష




**తాళ్లపూడి,ఆగస్టు18, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన జి. శిరీష అనే మహిళ తన ఇంట్లో దొంగతనం జరిగిందని ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ దర్యాప్తు చేపట్టి దొంగతనానికి పాల్పడిన భీమోలు గ్రామానికి చెందిన చుక్కపల్లి .బాబి అలియాస్ ప్రవీణ్ కుమార్ చాకచక్యంగా పట్టుకున్నారు. అతని వద్ద నుండి ఐదు కాసుల బంగారం రికవరీ చేసిదర్యాప్తుఅనంతరం కోర్టు ముద్దాయికి రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష విధించడం జరిగింది. అతి తక్కువ సమయంలో దొంగతనం కేసును చేదించి ముద్దాయిని పట్టుకున్నఎస్ఐ రామ కృష్ణ ను ఉన్నతాధికారులుఅభినందించారు

## నకిలీ విలేకరులపై పోలీసులు నిఘా పెట్టాలి సీనియర్ విలేకరి శంకర్రావు విజ్ఞప్తి.

**అనంతగిరి మండలం ఆగస్టు 18. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అనంతగిరి మండలంలో ఎంతమంది విలేకరులు ఉన్నారు ఏ.ఏ పత్రికల్లో పనిచేస్తున్నారో తెలియక ప్రజలు.ప్రజా ప్రతినిధులు అధికారులు. ప్రజా సంఘాల ప్రతినిధులు.ఇతర సంస్థల ప్రతినిధులు అయోమయంలో పడి అనేక సందేశాలు వ్యక్తం చేస్తున్నారని అనంతగిరి మండలం సీనియర్ విలేఖరి వి.శంకరరావు ప్రజా జ్యోతి దినపత్రికకు తెలిపారు. కొందరు పత్రికల్లో పని చేయకపోయినా వివిధ పత్రికల్లో పని చేస్తున్నట్టు నటిస్తూ సీనియర్ విలేకరుల పేరుతో అనేక అక్రమాలకు పాల్పడుతున్నట్లు సీనియర్ విలేకరుల దృష్టికి వచ్చిందని అటువంటి వారిని గుర్తించి పోలీస్ ఫిర్యాదు చేస్తామనిఅన్నారు. మోసాలకు పాల్పడి అక్రమ సంపాదనేధ్యేయంగా భావించి విలేకరులుగా చలామణి అవుతున్నారని. మండలంలో నకిలీ విలేకరులు బెడద ఎక్కువగా ఉన్నట్టు తమ దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. ఎవరెవరు ఏ పత్రికలో పనిచేస్తున్నారు ప్రస్తుతం ఎంతమంది విలేకరులు ఉన్నారు. పత్రికల పేర్లు తోపాటు వ్యక్తుల పేర్లను ప్రజలకు తెలియజేసేందుకుగాను మండల కేంద్రమైన అనంతగిరిలో విలేకరుల బోర్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని శంకర్రావు తెలిపారు. ఈ విషయం మండల వాసులు గమనించాలని పత్రికాముఖంగా విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ప్రారంభించిన పోలేరమ్మ దేవస్థాన విజయద్వారం (ఆర్చి) కార్యక్రమంలో కురుగొండ్ల దంపతులు




**ఆగస్టు 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** వెంకటగిరి పట్టణములోని క్రాస్ రోడ్డు వద్ద తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ పోలేరమ్మ దేవస్థాన విజయద్వారము (ఆర్చి) కు గణపతి పూజ, హెూమం నిర్వహించి అనంతరం అర్చీకీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వెంకటగిరి " శ్రీ కురుగొండ్ల రామకృష్ణ గారు మరియు వారి సతీమణి శ్రీమతి కురుగొండ్ల సింధు గార్లు. ఈ కార్యక్రమం లో పోలేరమ్మ దేవస్థానం గారు, పట్టణ రూరల్ అధ్యక్షులు, రూరల్ తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు, రాష్ట్ర, నియోజకవర్గం అనుబంధం కమిటీ సభ్యులు వెంకటగిరి డక్కిలి, బాలయపల్లి, సైదాపురం, రాపూరు మండల నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు, మహిళా నాయకులు, యువత, నాయకులు, కార్యకర్తలు, పుర ప్రజలు, పోలేరమ్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల కొరత ఉండదు :

యూరియా పంపిణీపై కఠిన చర్యలు బర్లీ పొగాకు సాగుపై నిషేధం



**బాపట్ల ఆగస్టు 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన వీక్షణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, యూరియాను అన్ని రైతు సహాయ కేంద్రాలకు వెంటనే పంపిణీ చేయాలని డి.ఎం. మార్క్‌ఫెడ్‌ను ఆదేశించారు. అధిక ధరలకు ఎరువులు విక్రయించినా, బలవంతంగా ఇతర ఎరువులు కొనమన్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా బర్లీ పొగాకు సాగు నిషేధించబడిందని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ కంపెనీల ప్రలోభాలకు రైతులు లొంగకుండా, అధికారులు గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. రాబోయే మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్, వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మార్క్‌ఫెడ్ డి.ఎం. కరుణశ్రీ, ఆర్డిఓ గ్లోరియా రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో 5 జిల్లాలకు రెడ్ అలెర్ట్

**ఆగస్టు 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మరో 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశముందని, ఈ నెల 19న దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతం మధ్య తీరం దాటవచ్చని వాతావరణ కేంద్రం డైరెక్టర్ భారతి తెలిపారు. దీని ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. విశాఖ, అనకాపల్లి, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు.

# ఉరవకొండ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్ బస్సుల పై విచారణ జరిపించాలి

**రోడ్డు భద్రత చర్యలు పాటించేదే లేదంటున్న ప్రైవేట్ స్కూల్ బస్సులు**

**గుంతకల్లు ఆర్డీవో కి వినతిపత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. ఎం.హరూన్ రషీద్**



**గుంతకల్లు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** ఉరవకొండ నియోజకవర్గం లో ఉన్నటువంటి వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్, మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఏ వి ఆర్ స్కూల్, జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూల్, అలాగే కూడేరు మండలంలో ఉన్నటువంటి వాణి లెర్నింగ్ స్కూల్,బస్సులు ఎటువంటి సేఫ్టీ లేకుండా అలాగే పల్లెటూరి రోడ్లమీద అధిక మోతాదుల పిల్లల్ని ఎక్కించుకొని అధిక స్పీడ్ తో ప్రయాణిస్తున్నాయి, మొన్న వివేకానంద స్కూల్ వ్యాన్ లో విద్యార్థులు ఉన్న సమయంలో వ్యాన్ యొక్క చక్రం విరిగి పోయింది.అలాగే మహేశ్వరి స్కూల్ బస్సు కు వెనుక వైపు అద్దం లేకుండా అలాగే నడుపుతున్నారు దీనివల్ల చిన్న చిన్న పిల్లలు బయటకు చేతులు పెట్టడం జరుగుతుం ది. అలాగే కూడేరు మండలం లో ఉన్నటువంటి వాణి లెర్నింగ్ స్కూల్ బస్సులు అధిక వేగంతో ప్రయాణిస్తు న్నాయి.దీనిపై సమగ్ర విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని గుంతకల్లు ఆర్డీవో కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎం. హరూన్ రషీద్,ఉరవకొండ పట్టణ అధ్యక్షుడు రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో 50. కేజీల గంజాయి పట్టివేత వ్యక్తి అరెస్ట్.



**అనంతగిరి మండలం. ఆగస్టు 18. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. మండల కేంద్రమైన అనంతగిరి.అరకు ప్రధాన రహదారి ప్రధాన రహదారి వద్ద సోమవారం నాడు అనంతగిరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు బృందమువాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఒరిస్సా నుండి గుజరాత్ వెళ్తున్న కారు అనంతగిరి చేరుకున్న సమయంలో కారు టైరు పంచర్ అవ్వగఆగిపోయింది..కారు టైర్ పంచరైన స్థలములోనెపోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు ఎస్సై. శ్రీనివాస రావుకుఅనుమానం కలిగి కారును తనిఖీ చేయగా కారు లోపల గంజాయి మూటలనుగుర్తించారు పట్టుబడిన గంజాయిని గుజరాత్ రాష్ట్రానికి చెందిన సర్వరాజ్వేదాలి సహిద్ అనే యువకుడు( వయసు 30 ) గుజరాత్ కు తరలిస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసరావు విలేకరులు తెలిపారు. పట్టుబడిన గంజాయి 50.కేజీలు ఉంటుందని అంచనా వేశారు. యువకుడ్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఇదిలా ఉండగా స్థానిక ప్రజల సమక్షంలో ఎస్సై గంజాయి కేసు నమోదు చేసి యువకుడ్ని అరెస్టు చేయడం గమనహరం యువకులు గంజాయి అక్రమ రవాణా జోలికి పోకుండా వాస్తవాలను తెలుసుకోవాలనే ఉద్దేశమే అరెస్టు సారాంశం. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు

# ప్రాజెక్టులు, డ్యాంలపై వైసీపీ చేస్తున్న విష ప్రచారం క్షమించరాని నేరం.

**గత అయిదేళ్ళలో జలవనరుల శాఖను నిర్వీర్యం చేశారు.**

**మీడియా సమావేశంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.**

**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగస్టు 18.** ప్రజలలో లేనిపోని అనుమానాలు రేకెత్తించే ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ప్రాజెక్టులు, డ్యాం లపై సోషల్ మీడియాలో వైసిపి చేస్తున్న విష ప్రచారం క్షమించరాని నేరమని, అయిదేళ్ళలో జలవనరుల శాఖను నిర్వీర్యం చేసిన చరిత్ర వైసీపీదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం జరిగిన మీడియా సమావేశంలో మంత్రి నిమ్మల మాట్లాడుతూ ప్రశాంతమైన ప్రజా జీవితానికి వైసీపీ చెపుతున్న అసత్యాలను, చేస్తున్న అకృత్యాలను ప్రజలు గమనించాలన్నారు.. వైసిపి ప్రభుత్వ హయాంలో జ లవనరుల అభివృద్ధిపై ఏ మాత్రం దృష్టి పెట్టలేదని, కూటమి ప్రభుత్వం కొద్ది కాలంలోనే చేస్తున్న అభివృద్ధిని చూసివిష ప్రచారానికి సిద్ధమయ్యారన్నారు. రాష్ట్రంలో 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడుతున్నారని వ్యవసాయమే ప్రధాన జీవిస్తున్నారని అటువంటి ఇరిగేషన్ శాఖను గాలికి వదిలేస్తున్న చేతకాని వైసిపి నేడు కాపర్ డ్యాం కుంగిపోతున్నది,తుంగభద్ర గేట్లు కొట్టుకుపోతున్నాయి, కొండవీటి వాగు అవుట్ స్లు యజ్ పాల్స్ లీక్ అయ్యి అమరావతిని ముంచేస్తున్నది ప్రకాశం బ్యారేజీ గేట్లు పనిచేయక విజయవాడకు వరద నీరు వస్తుంది అని వారి రహస్య స్నేహితుల తో అనుకూల సోషల్ మీడియా తో అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. 2024 లో తుంగభద్ర 19వ గేట్ కొట్టుకుపోవడం జరిగింది. అప్పుడు చంద్రబాబు ఆదేశాలతో యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశామన్నారు. తుంగభద్ర గేట్లు మార్చాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఇందుకు 55 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. 2026 నాటికి ఈ పనులు జరుగుతాయన్నారు. కొండవీటి వాగు వరద నీరు అమరావతికి వచ్చేస్తుందని ప్రచారం చేస్తున్నారని 5 సంవత్సరాల లో మరమ్మత్తులు చేయలేదని రెగ్యులేటర్ ఏర్పాటు చేయలేదని మంత్రి పేర్కొన్నారు. కొండవీటి వాగు వరద అమరావతి ముంచేస్తుందని అన్న మాటలు రాక్షసులు మాట్లాడతారని అన్నారు. ఐదువేల క్యూసెక్కుల వరకు నీటిని క్రింది కాలువలకు పంపగల సామర్థ్యం గల పంపులు ఏర్పాటు చేసి ఉన్నాయన్నారు ప్రకాశం గ్యారేజీ గేట్లు కొట్టుకుపోతున్నాయని అని ప్రచారం చేస్తున్నారని ఒక గేట్ లో సాంకేతిక సమస్య ఉందని సాంకేతిక సమస్యను వరద నీరు తగ్గాక





పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. మిగతా గేట్లు సురక్షితం గా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో వైసీపీ అశాంతిని సృష్టించడానికి అసత్య ప్రచారం చేస్తున్నదని విమర్శించారు. అమరావతి నిర్మాణం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఒక ప్రక్క చేస్తుంటే ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే భవిష్యత్తులో వైసిపి పార్టీకి ఉనికి ఉండదని, వైసీపీ కూకటి వేళ్ళతో కొట్టుకుపోతుందని గమనించి తమకు అనుకూలమైన మీడియాతోను, సోషల్ మీడియాలోనూ విష ప్రచారం చేస్తున్నారన్నారు సోషల్ మీడియాలో విష ప్రచారాన్ని కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి రామానాయుడు పేర్కొన్నారు.

## నాయుడుపాలెం సమీపం లో జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం..ఇద్దరు మృతి





**ఆగస్టు 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** కొడవలూరు మండలం నాయుడుపాలెం వద్ద జాతీయ రహదారిపై తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పంచర్ అయ్యి ఆగి ఉన్న టిప్పర్ ను టాటా ఏ స్ వాహనం ఢీకొట్టింది. చెన్నై నుండి కావలికి పెళ్లికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగింది.వ్యాన్ లో ముందు కూర్చున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తులు మాధవరావు, (52) ఎస్.కె హుస్సేన్ (48) చెన్నై వాసులుగా గుర్తింపు. ప్రమాద సమయంలో వాహనంలో ఎనిమిది మంది ప్రయాణికులు ఉన్నారు. మిగతా 6 మందిలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. మృతి చెందిన వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు జి జి హెచ్ కు తరలించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

# వంశ రాజుల అభివృద్ధికై దశల వారి పోరాటాలు

**గోపవరం ఆగస్టు 18 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయం నందు పొంగూరు నాగరాజు ఆధ్వర్యంలో వంశ రాజుల వృత్తిదారుల సంఘం బద్వేల్ ఏరియా సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశం నకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీ వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. వీరశేఖర్ మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలోని వంశరాజు వృత్తదారులు గ్రామాలలో పనులు లేక ఉపాధి నిమిత్తం బద్వేలు పట్టణం లో ఆశ్రయం పొందుతున్నారని వెంటనే ప్రభుత్వం చొరవ చూపి పేదలు అయిన వంశరాజు కుటుంబాలకు నివాస స్థలాలు. ప్రభుత్వం మంజూరు చేసి ప్రభుత్వ ఖర్చులతో గృహలు నిర్మించి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రభుత్వ బంజరు భూములు మంజూరు చేసి పేదల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని కోరారు .వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఎర్రజెండాను పేదలకు. నిరాశ్రయులకు. అండగా నిలపాల్చిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ నెల 23 వ తారీఖున ఒంగోలు నగరంలో జరిగే సిపిఐ రాష్ట్ర



మహాసభలకు వంశరాజు వృత్తదారులు వందలాదిమంది పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు నాగదాసరి ఇమ్మానియేల్ ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి పి. బాలు. తదితరులు పాల్గొని ప్రసంగించారు అనంతరం ఈ సమావేశంలో నూతన కమిటీని 33 మంది ఏరియా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా ఐతరంపేట వెంకటరామయ్య .ఏరియా కార్యదర్శిగా సుంకర శివప్రసాద్ రెడ్డి. జిల్లెల కొండయ్య. వెంకటేష్. బాల సుబ్బయ్య. రవి. సుబ్బారెడ్డి. రెడ్డయ్య. కోటయ్య. తదితరులు పాల్గొన్నారు,

## ఈ నెల 22న అన్నవరంలో జరిగే సామూహిక వరలక్ష్మీ వ్రతాలకి హాజరుకండి


**-నల్లమిల్లి కృష్ణబాబు**



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం దేవస్థానంలో శ్రావణ శుక్రవారంలో ఆఖరి శుక్రవారమైన ఈ నెల 22 వ తేదీన చైర్మన్ ఐవి రోహిత్,ఈవో ఈర్ల సుబ్బారావు ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సత్యదేవుని కృపకు పాత్రులు కావాలని సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు అన్నారు.ఈ సందర్భంగా నల్లమిల్లి కృష్ణబాబు మాట్లాడుతూ ఈ వ్రతానికి వచ్చే భక్తులు అరటిపళ్ళు, కొబ్బరికాయ,పువ్వులు తీసికొచ్చుకోవాలని,దేవస్థానం తరపున రాగిరూపు,జాకెట్ ముక్క, ప్రసాదం,పూజ సామాన్లు అందజేస్తారని అన్నారు.పూజలో పాల్గొనే మహిళా భక్తులకు,వారి కుటుంబ సభ్యులకు శ్రీ సత్యనారాయణ స్వామి వారి అనంతలక్ష్మి, వరలక్ష్మీదేవి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. గెద్దనాపల్లి, చిల్లంగి, కిర్లంపూడి, భూపాలపట్నం, జగపతినగరం గ్రామాల్లో వ్రతానికి రావాలని ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో ఉలూరి త్రిమూర్తులు,ఆడారి అరుణ్ కుమారి, కృష్ణతులసి నాగమణి, సూర్యకుమారిఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాల మేరకు కల్లు గీత కార్మికుల సంక్షేమార్ధం జిల్లాలో వారికి ప్రత్యేకంగా 5 మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు.





**ఆగస్టు 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ).** సోమవారం కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో జిల్లాకు మంజూరైన 5 షాపులకు కల్లు గీత కార్మికుల్లోని ఉప కులాలకు షాపులను లాటరీ ద్వారా జిల్లా కలెక్టర్ కేటాయించారు. ఈ లాటరీ లో గమళ్ల కులానికి కావలి మున్సిపాలిటీ, గౌడ కులానికి కందుకూరు మున్సిపాలిటీ మరియు అల్లూరు నగర పంచాయతీ, గౌడ్ కులానికి నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లోని రెండు షాపులు కేటాయించారు. కల్లు గీత కార్మికుల సంక్షేమ సమితి నాయకుల పరిశీలనలో పూర్తి పారదర్శకంగా లాటరీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం వారికోసమే జిల్లాలో ప్రత్యేకంగా మద్యం షాపులు కేటాయించారన్నారు. ఆయా కులాలలోని ఉప కులాలకు లాటరీ ద్వారా మద్యం షాపులు కేటాయించడం జరిగిందన్నారు. ఉప కులాలకు కేటాయించిన షాపుల వివరాలతో కూడిన నివేదిక ను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన అనంతరం షాపుల ఏర్పాటు కొరకు ఆయా ఉపకులాలలోని ఔత్సాహికుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా షాపుల లైసెన్స్ ఫీజులో వారికి 50 శాతం రాయితీ కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శంకరయ్య, గీత కార్మికుల సంక్షేమ నాయకులు రామ్ ప్రసాద్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకారణాలవల్ల మండల ఎన్నికల కమిటీ వాయిదా.



**అనంతగిరి మండలం ఆగస్టు 18. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరిలో సోమవారం నాడు నిర్వహించవలసినతెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నికలు జరగవలసి ఉండగా ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల వలన ఎన్నికల నిర్వహణ వాయిదా వేయడం జరిగిందని అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎన్నికల పరిశీలకులు కరణం శివరామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల వాయిదా పడినందుకు చింతిస్తున్నామని తిరిగి ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలో తేదీ.రోజు పత్రిక ముఖంగా ప్రకటిస్తామని ఈ విషయాన్ని మండల నాయకులు. కార్యకర్తలు.అభిమానులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# దళిత హక్కులను దుర్వినియోగం చేస్తున్నారు

- మహిళలకు అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ తో ఉన్నత శిఖరాలు అధిరోహించాల్సింది పోయి దిగజారిపోతున్నారు
- ఎమ్మెల్యే కూన రవికుమార్ పై మహిళా ఉద్యోగి చేస్తున్న ఆరోపణలు యావత్ బహుజన సమాజం తలదించుకునేలా ఉన్నాయి
- నిరాధారమైన,అసత్య ఆరోపణలను ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది
- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల జయరాం



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ఇటీవల ఎమ్మెల్యే కూన రవికుమార్ పై మహిళా ఉద్యోగి చేసిన నిరాధారమైన ఆరోపణలను ఉమ్మడి శ్రీకాకుళం జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల జయరాం తీవ్రంగా ఖండించారు.తన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ యధేచ్ఛగా కేజీబీవీ కళాశాలపైన వస్తున్న అవినీతి ఆరోపణలు, విద్యార్థుల తల్లిదండ్రులు చేస్తున్న ఫిర్యాదుల మేరకు నియోజకవర్గంలో ఉన్న కళాశాలల ప్రిన్సిపల్స్ తో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రిన్సిపాల్ సౌమ్య చేస్తున్న అవినీతిని ప్రశ్నించడం ప్రజలు హర్షించదగిన విషయం. ఈ సందర్భంగా గతంలో సస్పెండ్ అయి మళ్ళీ వీధుల్లోకి వచ్చిన సౌమ్య అదే పనిగా అవినీతికి పాల్పడుతూ కలెక్టర్ విచారణలో దోషిగా నిరూపించబడి బదిలీ కాబడ్డారు. అక్రమ సంపాదనకు అలవాటు పడిన ఉద్యోగి ఆటలు సాగవని మెడికల్ లీవ్ పెట్టి కొత్త డ్రామాకు తెర లేపారు. విద్యార్థుల పట్ల అమానవీయంగా ప్రవర్తించడం, పిల్లలకు పెట్టాల్సిన భోజన సామాగ్రిని అమ్ముకోవడం, మెరిట్ విద్యార్థులకు కేటాయించిన సీట్లను అమ్ముకొఇవడం వంటి అభియోగాలు నిర్ధారణ కావడంతో కలెక్టర్ బదిలీ చేస్తే స్వతహాగా క్రిమినల్ వ్యక్తిత్వం ఉన్న సౌమ్య దళిత కార్డు వాడుకుని, మహిళ అనే సింపతిని వాడుకుని తన బదిలీకి ఎమ్మెల్యే రవికుమారే కారణమని కక్ష పూరితంగా వైసీపీ నాయకులతో కుమ్మక్కై కొన్ని దళిత సఘాలను ఏకంచేసి ఎమ్మెల్యేపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ మహిళలు తలదించుకునేలా ప్రవర్తిస్తున్నారని అన్నారు. మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బహుజనులకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సింది పోయి ఇలా దుర్వినియోగం చేస్తున్నారని, మహిళలల ఉన్నత శిఖరాలు అధిరోహించాలని హితవు పలికారు. ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయం చెయ్యాలంటే ఉద్యోగానికి రాజీనామా చేసి చెయ్యాలి అంతేకాని ఇలా వైసీపీ పార్టీ కుటిల రాజకీయాలకు వంత పాడకూడదని అన్నారు. అవినీతి పరులు చేస్తున్న నిరాధారమైన ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.కూటమి ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా కొల్ల జయరాం తెలియజేశారు

# నెల్లూరు అరుణ : బయటకు రావాల్సింది చాలా ఉంది

**ఆగస్టు 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** వైఎస్ఆర్సీపీ అధికారంలో ఉన్నప్పుడు.. విజయవాడలో ఓ జేబుదొంగల కుటుంబానికి కార్పొరేటర్ టిక్కెట్ ఇచ్చారు. గెలిచిన తర్వాత కూడా ఆ కుటుంబం తమ వృత్తిని మానుకోలేదు. ఓ టీడీపీ సభలో జేబులు కొడుతూ దొరికిపోయారు. కేసులు అయ్యాయి. అప్పుడు వాళ్ల బ్యాక్ గ్రౌండ్ చూసి.. వైసీపీ స్ట్రాటజీ అదేనని అందరూ బిత్తరపోయారు. చిన్న చిన్న నేరస్తుల నుంచి పై స్థాయి వరకూ నేర మనస్థత్వం ఉన్న వారిని రాజకీయంగా ప్రోత్సహించడం ఆ పార్టీ స్ట్రాటజీలో ముఖ్యం. నెల్లూరు లేడీ డాన్ గా ఇప్పుడు అందరికీ తెలిసిపోయిన అరుణకూ అలాగే ప్రోత్సాహం లభించింది. ఆమె చెలరేగిపోయారు.

**వైసీపీ నేతగా ఎదిగిన అరుణ**

నెల్లూరు అరుణ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దిశ యాప్ ప్రచారకురాలి అవతారం ఎత్తింది. ఆమె చేస్తున్న దందాలతో వైసీపీ నేతలు ఫిదా అయ్యారు. వారి సహకారంతో పోలీసు ఉన్నతాధికారులతో చనువు పెంచుకున్నారు. పోలీసులకే ఎలాంటి పనిని అయినా చేసిపెట్టే స్థాయికి వెళ్లారు. ఆమె ఎంత రేంజ్ కు వెదికారంటే.. ఓ ఖైదీని ఆస్పత్రికి పిలిపించుకుని పోలీసుల్ని కాపలా పెట్టుకుని ఆ ఖైదీతో సంసారం చేసేంత స్థాయికి ఎదిగారు. ఆ వీడియోలు వెలుగులోకి రావడంతో ఇప్పుడు రాష్ట్రం అంతా ఆశ్చర్యపోతోంది.

**వైసీపీ మాజీ మంత్రి కుమారుడి పని**

ఇద్దరు ఐపీఎస్‌లు వద్దని చెప్పినా నేరుగా హోంశాఖ కార్యాలయం నుంచి పెరోల్ జీవోను రిలీజ్ చేయించుకోవడం వెనుక పెద్ద తలకాయ ఎవరో ఉండి ఉంటారని సులువుగా ఊహిస్తారు. ఓ వైసీపీ మాజీ మంత్రి కుమారుడు ఈ పని చేసి పెట్టినట్లుగా సచివాలయ వర్గాలు ఓ అంచనాకు వచ్చాయి. ఈ విషయంలో పెద్ద మొత్తంలో డబ్బులు కూడా చేతులు మారినట్లుగా తెలుస్తోంది. తాను పదకొండు లక్షలు ఇచ్చినట్లుగా అరుణ ఈ అంశంలో చెబుతున్నట్లుగా తెలుస్తోంది. అరుణ ఒకప్పుడు చిన్న బొతిక్ నడుపుకునేవారు. ఆమే నేర మనస్థత్వంతో.. రౌడీలతో పరిచయాలు పెంచుకుని సెటిల్మెంట్లు చేస్తున్నారు. దానికి మనుషుల్ని అసువుగా చంపే శ్రీకాంత్ అనే రౌడీతో పరిచయాలు పెంచుకుని ఆ పని



చేస్తోంది.

**మొత్తం తీగ లాగుతున్న అధికారులు**

అసలు వైసీపీ హయాంలో ఈ అరుణ ఏం చేసింది.. ఇప్పుడు మళ్లీ ఏం చేస్తోంది అనేది అధికారులు పూర్తి స్థాయిలో ఆరా తీస్తున్నారు. పాత దందాలు, సెటిల్మెంట్లు, సహకరించిన అధికారులు.. ఇలా జాబితా మొత్తం రెడీ చేస్తున్నారు. బాగోతం అంతా బయట పెట్టి కఠిన చర్యలు తీసుకోనున్నారు.

# ప్రశాంత ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చర్యలు తప్పవు:

- జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు.
- అబద్దాలు నమ్మి ఆందోళన చెందవద్దు-ప్రజలకు విజ్ఞప్తి.
- ముంపు భయం వలదు పరిస్థితి పూర్తి అదుపులో ఉంది

**పాలకొల్లు ఆగస్టు 18 ప్రజాజ్యోతి ప్రతినిధి :** అవాస్తవాలు,అర్థ సత్యాలతో ప్రశాంత ప్రజా జీవనానికి భంగం కలిగించే వాళు ఎవరైనా సరే తీవ్ర నేరగాళ్ల కింద లెక్కని అలాంటి వారిపై చర్యలు తప్పవు అంటూ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలియజేశారు.ప్రజల్లో లేనిపోని అనుమానాలు రేకెత్తించడం, ఆందోళనలు సృష్టించడం, భయభ్రాంతులకు గురి చేయడం క్షమించరాని నేరంగా ఆయన పేర్కొన్నారు.అదిగో పులి అంటే ఇదిగో తోక అన్నట్లు వైకాపా తెరవెనుకుండి నీటి వనరుల పైన,నిర్వహణ సామర్థ్యం పైన విష ప్రచారం చేస్తూ వరద భయాన్ని ప్రజలపై రుద్దడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సోమవారం పాలకొల్లులో ఆయన పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యర్థి పార్టీ రాజకీయ స్వార్థంతో ఆడుతున్న అబద్దాలకు, చేస్తున్న దుష్ప్రచారానికి ఆయన స్పష్టమైన సమాధానాలు ఇచ్చి వాస్తవాలను వెల్లడించారు.రాష్ట్రంలో ఐదేళ్లపాటు నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసి అన్నదాతలకు అన్యాయం చేసిన క్షమించరాని చరిత్ర 'వైకాపా'దని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో 70 శాతం మంది కి ప్రధాన వ్యాపకం, ఆదాయ వనరు వ్యవసాయ రంగం. అలాంటి వ్యవసాయ రంగానికి ఆధార భూతం ఇరిగేషన్ శాఖను విధ్వంసం చేశారన్నారు. ఈ శాఖనుగాలికి వదిలేసిన చేతకాని వైకాపా ... నేడు మొసలి కన్నీరు కార్చడం విడ్డూరం గాక మరి ఏమిటన్నారు? కాఫర్ డ్యామ్ కు గండిపడింది.బెజవాడ మునిగిపోతుంది పొన్నూరులో పొలాలు మునిగాయి ,తుంగభద్ర గేట్లు కొట్టుకుపోతాయి వంటి లేని పోనీ తప్పుడు ప్రచారం.వైకాపా దాని అనుబంధ బ్యాచులు, రహస్య సంభాషణలు చేయడం, దారుణమన్నారు. ప్రజలను భయాందోళనకు గురి చేయడమే వారి ధ్యేయమన్నారు. రాజకీయ ముసుగులో వారు చేస్తున్న విష ప్రచారంలో వీసమెత్తైనా వాస్తవం లేదని మంత్రి రామానాయుడు తీవ్రంగా ఖండించారు.సమర్థ కూటమి ప్రభుత్వానికి రోజురోజుకీ జనాల్లో పెరుగుతున్న ఆదరణ,.. చూసి తట్టుకోలేకపోతున్నారని ఆయన విమర్శించారు. ఇదే కొనసాగితే 'వైకాపా' కూకటి వేళ్ళతో కూలిపోతుందనే భయంతో ఆ పార్టీ వెనక ఉండి వివిధ వేదికల ద్వారా విషం చిమ్ముతున్నారని పేర్కొన్నారు. కాపర్ డ్యామ్ పక్కనున్న రోడ్డుకి చిన్నపాటి గొయ్యిపడి అండ జారితే కాపర్ డ్యాంకి గండి పడ్డట్టు ప్రచార చేయడం అంటే వారి అవగాహన ఏపాటితో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు.పొన్నూరు పొలాలు మునిగిపోవడానికి కొండవీటి వాగు మళ్లింపు కారణం కాదన్నారు.పొన్నూరు నియోజకవర్గంలో ఒకరోజు వ్యవధిలో 170 మి.మీ.నుండి 200 మి.మీ. వరకు భారీ వర్షపాతం నమోదైన కారణంగావర్షపు నీరు పంటకాలువలు, మురుగుకాలువల ద్వారా పొలాల్లోకి చేరి మునిగి పోయాయన్నారు. కొండవీటి వాగు వరదనీటిని పంపింగ్ పథకం ద్వారా నదిలోకి మళ్లిస్తున్నారే గాని కే డబ్ల్యు కెనాల్కు మళ్లించడం లేదన్నారు.కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువ, గుంటూరు ఛానల్, అప్పాపురం ఛానల్ వర్షాల కారణంగా మూసివేయబడ్డాయి. తప్ప అక్కడ వైకాపా నేతలు చేస్తున్న విమర్శలు పచ్చి అబద్ధలన్నారు.ప్రజలలో భయందోళనలు సృష్టించి అశాంతి వాతావరణం కల్పించడమే వారి ధ్యేయం. అమరావతికి వచ్చిన నీటిని ప్రకాశం బ్యారేజీకి మళ్లించడం జరిగిందే గాని ఏ కాలువలోకి వదల్లేదన్నారు. అందుచేత అమరావతి మళ్లింపు నీటితో పొన్నూరు మునిగింది అన్నది పూర్తిగా సత్య దూరమని స్పష్టం చేశారు.కృష్ణానదిలోకి కొండవీటి వాగు వరద నీటిని మళ్లించడానికి 16 గేట్ల ఔట్ఫాల్ రెగ్యులేటర్ ద్వారా వరద నీరు ప్రకాశం బ్యారేజీ లోనికి మళ్లిస్తారన్నారు. గుంటూరు ఛానల్ కు సాగునీటి సరఫరా కూడా ఇక్కడి నుంచే జరుగుతుందని అయితే గత ఐదు సంవత్సరాలుగా ఎటువంటి నిర్వహణ లేక గాలికి వదిలేసిందన్నారు.201924 మధ్య కరకట్ట విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ రెగ్యులేటర్ పునర్నిర్మాణం చేయవలసి ఉన్నప్పటికీ, ఆ పనిని గత ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. వారు చేసిన పాపాలను వరుసగా మనం ప్రక్షాళన చేసుకుంటూ వెళుతున్నామన్నారు. అమరావతిపై అక్కసుతోనే.. కరకట్ట ప్రాజెక్టు కక్షతో ఆపేశారన్నారు .కొండవీటి వాగు వరదను ప్రస్తుతం 56 పంపుల ద్వారా రోజుకు 2000 క్యూసెక్కుల సామర్థ్యంతో ప్రకాశం బ్యారేజీకి ఎత్తిపోస్తు న్నారు. మరో మూడు 3000 క్యూసెక్కుల వరద వచ్చినా, అన్ని పంపులను నడిపి పూర్తిగా నియంత్రించే ఏర్పాట్లు పక్కాగా చేశామన్నారు. ఎటువంటి ప్రమాదమూ లేదు ప్రజలు అర్థం చేసుకోవాలని మనవి చేశారు.కరకట్ట పునర్నిర్మాణంలో భాగంగా రెగ్యులేటరను నిర్మిస్తామని తెలిపారు. ప్రాజెక్టు గేట్లపై ఆందోళన అవసరం లేదన్నారు .తుంగభద్ర ప్రాజెక్టు 3గేట్ల మార్పిడి పనులకు ?52 కోట్లు పరిపాలన అనుమతి ఇచ్చి టెండర్ల ద్వారా ఏజెన్సీకి



పనులు అప్పగించచామన్నారు.అప్పటివరకు భద్రతా చర్యలలో భాగంగా, 80 టీఎంసీ ల వరకు మాత్రమే నిల్వ చేయాలని తుంగభద్ర బోర్డు నిర్ణయం తీసుకుందని తెలిపారు .వర్షాకాలానికి ముందు సాధారణ పరిశీలనలో 7 గేట్ల ఆపరేషన్‌లో స్వల్ప ఇబ్బందులు గమనించి పటిష్ట ఏర్పాట్లు శాఖా పరంగా జరిగాయని అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఆయకట్టు భూములకు నీటి సరఫరా విషయంలో ఖరీఫ్ కు ఎటువంటి అంతరాయం ఉండదన్నారు .తుంగభద్ర ప్రాజెక్టుకు ప్రమాదం వంటి వార్తలు పూర్తిగా నిరాధారమని ప్రజలను భయపెట్టి రాజకీయ లబ్ధితో చేస్తున్న కుతంత్రపు విమర్శలే తప్ప వాస్తవాలు కాదన్నారు.ప్రకాశం బ్యారేజీ 67వ గేటు విరిగింది అనేది వాస్తవం కాదు సురక్షితంగానే ఉందన్నారు.గేటుకి సంబంధించిన రోలర్ నందు చిన్న సాంకేతిక సమస్య వల్ల గేటు ఆపరేషన్ నిలిపివేయడం జరిగిందన్నారు ప్రకాశం బ్యారేజీ 67వ గేటు విరిగిపోవడం వల్ల విజయవాడ, పరిసర ప్రాంతాలు ముంపు ప్రమాదం ఉందనే వార్తలు పూర్తిగా అవాస్తవమని చెప్పారు. అసత్యాలు, అవస్తవాలు వంటి ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా పోలీస్ కేసులు పెడతామని తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలతోపాటు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని చూసి వారవలేని వైసిపి దుష్ప్రచారం చేస్తుందన్నారు. భవిష్యత్తులో వైసీపీకి మనుగడ ఉండదనే విషయాన్ని గ్రహించిందన్నారు.

## ముద్రగడ ఆరోగ్యం కోసం అన్నవరంలో ప్రత్యేక పూజలు



**అన్నవరం ఆగస్టు 18 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** పత్తిపాడు మాజీ మంత్రి, మాజీ ఎంపీ ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రాజకీయ కార్యకలాపాలు కొనసాగించాలని ఆకాంక్షిస్తూ, అన్నవరంలోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో తొలి పావంచ వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు సరమర్ల మధుబాబు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు గణేశుల బాబ్జీ, ప్రముఖ న్యాయవాది రాయి శ్రీనివాసరావు, అరిగెల దొరగారు పాల్గొన్నారు. వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు.

## శ్రీశ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానాన్ని సందర్శించిన అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి

శ్రీ విజయ శంకర్ స్వామి



**గుంతకల్లు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):**శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి దేవస్థానాన్ని అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీవిజయశంకర్ స్వామి సందర్శించడం జరిగింది.తలారి శకుంతలమ్మ ఆలయ ధర్మకర్త తలారి తేజ కుటుంబ సభ్యులు పీఠాధిపతి విజయ శంకర్ స్వామివారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ విజయ శంకర స్వామి వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం ఎక్కడ లేని విధంగా నిర్మాణం జరిగింది.దేవాలయం నిర్మాణంలోనే శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్నదానం మరి ఒక గొప్ప విశేషం అన్నారు. ఆనాడు వాల్మీకి రామాయణాన్ని రచించి దేశానికి ఆదర్శ ప్రాయుడైనాడు ఈనాడు మన క్రీ!! శే!! తలారి పరుశురాం, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ఎన్నో అద్భుతాలతో ఆలయం నిర్మింప చేశారు అని తెలిపారు.ఆలయ ధర్మకర్త తలారి తేజ మాట్లాడుతూ మా నాన్నగారైన క్రీ!! శే!! తలారి పరుశురాం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం కోసం అహర్నిశలు ఆయన ఎంతగానో కష్టపడ్డారు. మా నాన్నగారు ఉండింటే దేవాలయానికి ఇంకా అభివృద్ధి చేసేవారని మా నాన్నగారు ఎక్కడికి వెళ్లలేదు చిరంజీవిగా ఇక్కడే ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సౌమ్య గగన రాజా రూప శ్రీ హర్షిత కేదారేశ్వర. దేవాలయ కమిటీ మరియు అన్నదాన సేవకులు పాల్గొన్నారు.

## రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 80వ వర్థంతి..



**పాతపట్నం ఆగస్టు 18,ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 80వ వర్ధంతి కార్యక్రమం, పాతపట్నంలోని ట్రస్ట్ కార్యాలయంలో, రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో జరిగింది. మొదటిగా నేతాజీ చిత్రపటానికి జాతీయ నూలు పోగులు వేసి నివాళులు అర్పించడమైనది. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారతీయ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు. సాయుధ పోరాటము ద్వారా ఆంగ్లేయులను దేశము నుంచి తరిమి కొట్టవచ్చునని నన్ను అది ఆచరణలో పెట్టినవాడు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని స్థాపించాడు. నాకు రక్తపు బొట్టు ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని ఉద్రేక పూర్వకముగా ప్రజలను ఉత్తేజపరిచేవారు. మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహా నేత నేతాజీ సుభాష్ చంద్రబోస్. సుభాష్ చంద్రబోస్ 1897 జనవరి 23న కటక్ లో జన్మించారు. 1945 ఆగస్టు 18న తైవాన్ లో జరిగిన విమాన ప్రమాదంలో బోసు మరణించాడని ప్రకటించారు. నేతాజీ నిత్య స్మరణీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పి. అనిల్, ఎల్. రోజు మొదలవారి పాల్గొన్నారు.

## భారీ వర్షాల వల్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

అనంతగిరి ఎస్సై. శ్రీనివాస రావు విజ్ఞప్తి.



**అనంతగిరి మండలం. ఆగస్టు 18. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్ట శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గత రెండు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన అనంతగిరి మండల ప్రజలు తగు జాగ్రత్త తీసుకొని అప్రమత్తంగా ఉండాలని అనంతగిరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతంకావడంతో వర్షాల వలన వాగులు. వంకలు .గేడ్డలుపొంగుతాయని ఆ సమయంలో మారుమూల ప్రాంతవాసులు అవసరాల నిమిత్తం బయటకు వచ్చేందుకు ప్రయత్నాలు సాగిస్తుంటారని. అటువంటి ప్రయత్నాలు మానుకొని ఇంటి వద్దే ప్రజలు ఉండాలని లేకుంటే ప్రాణ ప్రమాదాలు జరగవచ్చని ఎస్.ఐ సూచించారు. వర్షాలు తగ్గేవరకు ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావద్దని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

# ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లో ఆనందోత్సవాలు...




## చూసి వార్వలేక వైసిపి అసత్య ప్రసారాలు తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు స్త్రీ శక్తి పేరుతో ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకంపై వైసీపీ దుష్ప్రచారాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తీవ్రంగా ఖండించారు. జగ్గంపేట సోమవారం ఉదయం టిడిపి కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే,టిటిడి బోర్డు సభ్యులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రీ బస్సు పథకం ప్రారంభించిన మూడు రోజులకే ఫెయిల్యూర్ అని వైసిపి పార్టీ విమర్శించడం సాక్షి పత్రికలో అసత్య కథనాలు రాయడం పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎక్స్ బస్సు లోఉచితంలేదంటూవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుందని, గోకవరం డిపోలో 54 బస్సులు ఉంటే అందులో 42 బస్సుల్లో ఉచిత పథకం వర్తిస్తుందన్నారు .ఇదేవిధంగా రాష్ట్రమంతా అమలు జరుగుతుందన్నారు. కొత్తగా ఏదైనా పథకాన్ని ప్రవేశ పెట్టినప్పుడు మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం ఉంటుందని ప్రతిపక్ష పార్టీ గాని పార్టీ గాని పార్టీ గ్రహించాలని సూచించారు. ఈ పథకం వల్ల ఎన్నో కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, మహిళలకు స్త్రీ శక్తి పథకం ఆర్థిక భరోసానిస్తుందని వివరించారు. ఈ పథకం ద్వారా ఆటో కార్మికులకు కొంతమేర ఇబ్బంది కలిగిన విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారికి అండగా నిలిచేందుకు కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే కమిటీ నివేదిక ఆధారంగా ఆటో కార్మికుల కోసం మంచి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఆటో కార్మికులను ఆదుకునేందుకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 2000 మందికి 25 కేజీలు చొప్పున బియ్యం అందించి తాత్కాలికంగా ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి కోసం పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు మంత్రి లోకేష్ పలుసార్లు ఢిల్లీ వెళ్లి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకురావడం జరుగుతుందన్నారు..దానిని కూడా ప్రతిపక్షం వక్రీకరించి జగన్ అరెస్టు చేయించేందుకు లోకేష్ ఢిల్లీ పెద్దలను కలుస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. .జగన్ అరెస్టు చేయించవలసిన అవసరం మాకు ఏమీ లేదని చట్టం తన పని తాను చేసుకోపోతుందన్నారు. జగన్ ను ఎవరైతే అరెస్టు చేయాలో వాళ్లే త్వరలో అరెస్టు చేస్తారన్నారు.గతంలో జగన్ ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి తన కేసుల నుండి తప్పించుకోవడానికి మాత్రమే వెళ్లడం జరిగిందని జగమెరిగిన సత్యం అన్నారు..లోకేష్ బాబు ఢిల్లీ వెళ్లే ముందు ఎవరిని కలుస్తున్నారు, వెళ్ళిన తర్వాత ఏం సాధించారో మీడియాకు కులంకషంగా వివరించడం జరుగుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, జగ్గంపేట, కిర్లంపూడి మండలలా టిడిపి అధ్యక్షులు జీను మణి బాబు, అభివృద్ధి కమిటీ డైరెక్టర్ మారిశెట్టి భద్రం, జెడ్ రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




ఈ వారం అన్న క్యాంటీన్ దాత కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షు లు వీరం రెడ్డి రామలింగేశ్వర స్వామి(కాశీ బాబు)

**కాకినాడ జిల్లాజగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు కిర్లంపూడి మండలంటిడిపి అధ్యక్షులు వీరం రెడ్డి రామలింగేశ్వర స్వామి (కాశి బాబు) వారి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత నాలుగు సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ కు భవనం నిర్మాణంలో ఉందని తొందర్లోనే ఏర్పాటు అవుతుందని అప్పటివరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, బుర్రి సత్తిబాబు, రాయి సాయి, చాగంటి వీర వెంకట సత్యనారాయణ, దేగల సత్తిబాబు, ఎస్ వి ప్రసాద్, మారిశెట్టి గంగ, పుర్రె వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆధార్ కార్డులు లేని ఎస్టీ వారికోసం సెప్టెంబర్ 1 నుండి నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు.

**ఆగస్టు 18 : నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పిజిఆర్ఎస్ అర్జీలు, ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఉపాధిహామీ పనులు, ఎస్టీ లకు ఆధార్ కార్డుల మంజూరు మొదల్కెన అంశాలపై సబ్ కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, తహశీల్దార్లు, ఆయాశాఖల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్టీలకు మండల స్థాయిలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించడం ద్వారా ఇప్పటివరకు 6000 మందికి పైగా ఆధార్ కార్డులు మంజూరు చేసామని తెలిపారు. ఇంకా మిగిలిన వారి కోసం సెప్టెంబర్ 1 నుండి నియోజకవర్గస్థాయిలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. అదేవిధంగా పి జి ఆర్ ఎస్ లో తరచుగా పునరావృతమయ్యే దరఖాస్తులను పరిశీలించేందుకు మండల స్థాయి కోఆర్డినేషన్ కమిటీలను నియమించామన్నారు. మండల స్థాయిలోని తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ అధికారులు సమన్వయంతో ఆయా దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అలాగే సిటిజన్ ఫీడ్‌బాక్‌ను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. జిల్లాలో గృహ నిర్మాణాలు, ఉపాధి హామీ పనుల పురోగతి మెరుగుపడాల్సి వుందన్నారు. ముఖ్యంగా ఆప్షన్ 3 నుండి ఆప్షన్ 1, 2 లకు మారేందుకు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. హౌసింగ్‌లో ఉపాధిహామీని అనుసంధానిస్తూ 90 రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. ఎపివోలు ఉపాధిహామీ పనిదినాలను పెంచి కూలీలకు పనులు కల్పించాలన్నారు. పాఠశాలల్లో మంచినీటి ఆర్ ఓ ప్లాంట్ లను ఉపయోగంలోకి తీసుకురావలసిందిగా ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో వ్యవసాయేతర అవసరాలకు యూరియాను ఉపయో గిస్తున్నట్లయితే అటువంటి సమాచారాన్ని వెంటనే జిల్లా వ్యవసాయ అధికారికి తెలియజేయాలన్నారు. అలాగే ఈ క్రాపు బుకింగ్ చేయడంలో



వ్యవసాయ అధికారులకు వీఆర్వోలు, సర్వేయర్లు సహకరించే విధంగా తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని, అందుకనుగుణంగా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డి ఆర్ ఓ హుస్సేన్ సాహెబ్, జడ్పీ సీఈవో మోహన్ రావు, హౌసింగ్, డ్వామా పీడీలు వేణుగోపాల్, గంగాభవాని, విద్యుత్ ఎస్ఈ విజయన్, డి పి ఓ శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## గోపాలపురం కాజువే వరద ఉధృతిని పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి తాసిల్దార్, ఎంపీడీవో.

**పాతపట్నం ఆగస్టు 18, ప్రజా జ్యోతి న్యూస్..** లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు సూచించారు. మండలంలో గోపాలపురం దగ్గర ఉన్న కాజు వే ను తాసిల్దార్, ఎంపీడీవో తో కలిసి పరిశీలించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల్లో ఉన్న గ్రామాల ప్రజలు ఈ తుఫాను పట్ల అప్రమత్తం అవ్వాలని సూచించారు. అంతకుముందు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు మరియు సచివాలయ సెక్రెటరీలు వీఆర్వోలతో సమీక్ష నిర్వహించారు .ఈ సమీక్షలో భారీ వర్షాలు మరియు తుఫాను పట్ల అందరు కూడా అప్రమత్తం అవ్వాలని ఆదేశించారు. అధికారులందరూ కూడా హెడ్ క్వార్టర్స్ లో ఉండాలని ప్రజలకు అవసరమైన పనులు చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పట్ల అత్యంత శ్రద్ధ వహించాలన్నారు .కాలువల్లో ఉన్న చెత్తనంత తీసి నీటి ప్రవాహం బాగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. చెరువులకు ఎటువంటి గండి కొట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు .ఎక్కడైనా చెరువుకు సంబంధించి లీకేజీలు ఉంటే వెంటనే వాటిని పూడ్చి పెట్టాలని కోరారు. త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఆరోగ్య సిబ్బంది తమ దగ్గర మందులన్నీ పూర్తిగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు .ఎక్కడైనా నీటి నిల్వలు ఉంటే వెంటనే సంబంధించి న మందులు వాటి మీద స్ప్రే చేసి దోమ లార్వాలు అభివృద్ధి చెందకుండా చూడాలన్నారు. ప్రజలందరూ వేడి నీరు తాగే విధంగా అవగాహన కలిగించాలన్నారు. వరి పంట లేదా ఇతర పంటలు ఎక్కడైనా పూర్తిగా మునిగిపోయిన ,పాడైపోయిన సంబంధిత సిబ్బంది వాటిని రికార్డు చేయాలన్నారు. రోడ్ల పైన ఏవైనా చెట్లు పడిపోతే వెంటనే వాటిని క్లియర్ చేయాలన్నారు. గొర్రెల పెంపకం దారులు ఎవరు కూడా బయటికి వెళ్లకుండా చూడాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో తాసిల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో చంద్రకుమారి , డిప్యూటీ ఎంపీడీవో రవీంద్ర,మండల స్థాయి అధికారులు పంచాయతీ సెక్రెటరీలు,వీఆర్వోలు పాల్గొన్నారు.



## స్ఫూర్తి" కరపత్రాలను విడుదల చేసిన జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు..





**పాతపట్నం ఆగస్టు 18 ప్రజా జ్యోతి న్యూస్..** ఆగష్టు 30వ తేదీన విజయవాడలో నిర్వహిస్తున్న సంచార జాతుల సభ "స్ఫూర్తి" కార్యక్రమం పేరిట ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఈ రోజు మన జిల్లాకు వచ్చిన కరపత్రాలు, పోస్టర్స్ ని శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు చేతులుమీదుగా సోమవారం నాడు శ్రీకాకుళం భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో విడుదల చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జి,పూర్వ జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు,జిల్లా ప్రధాన కార్యదర్శులు పెడాడా సూరపునాయుడు , చింతు పాపారావు, సంచారజాతుల స్టేట్ కో కన్వీనర్ సురేష్ బాబూసింగ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు జి. కరుణాకర్,ఓబీసీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ పొన్నాడ సంజీవరావు, ఓబీసీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ కోరాడ అప్పలరాజు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా సెక్రటరీ పి.శ్రీనివాసరావు, మహిళా మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ పెడాడా సూర్యకుమారి, జిల్లా నూతన, పూర్వ పదాధికారులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

## ప్రభుత్వం విద్యార్థుల పాలిట శాపంగా ఇచ్చిన జిఓ ని రద్దు చేయాలి:

వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్

**గుంతకల్లు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):**ప్రభుత్వం విద్యార్థుల పాలిట శాపంగా ఇచ్చిన జిఓ నెంబర్ - 30/67/2025 (01-08-2025) ని రద్దు చేయాలని వైస్సార్సీపి గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వెంకటరామి రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కసాపురం వంశీ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు తలకు నల్ల రిబ్బండ్లు కట్టుకుని నిరసన తెలియజేయడం జరిగింది. వంశీ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో చీఃశ 30/67/2025 (01-08-2025) ని రద్దు చేయాలని రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లేదని రెడ్బుక్ పాలన, ఎల్లో బుక్ ఎడ్యుకేషన్ పాలసీ నడుస్తుందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్య లు బయటకి వస్తాయన్న భయంతోనే ప్రభుత్వ పాఠశాల్లోకి ఎవ్వరూ వెళ్ళకూడదనే జీవోని రిలీజ్ చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అద్భుతం గా పరిపాలిస్తే విద్యార్థులని విద్యార్థి నాయకులు గానీ, ప్రజా సంఘాల నాయకులు గాని కలవకూడదన్న జీవోని ఎందుకు తెచ్చారని ప్రశ్నించా రు. ప్రభుత్వ విద్యను నీరు గార్చడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని దుయ్యబట్టారు. రాష్ట్రములో జైలులో ఉన్న ఖైదీలను కలవడానికి వెసులుబాటు ఉన్నది గానీ చదువుకునే విద్యార్థులు కలవడానికి అవకాశం లేకుం డా చేసిన ఘనత దేశ వ్యాప్తం గా ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందని మండిపడ్డారు. ఎల్లో బుక్ రూల్స్ తో విద్యా వ్యవస్థ పూర్తిగా గాడి తప్పింద న్నారు.తక్షణమే జీవో ని రద్దు చేయాలని గతంలో జనసేన అధినేతగా పవన్ కళ్యాణ్ స్కూల్ కి వెళ్ళిన సందర్భాన్ని మరిచిపోయారని తెలిపారు. ప్రస్తుతం జీవో మీద మాట్లాడ కుండా మౌన దీక్ష ఎందుకు చేస్తున్నారని విద్యార్థుల పక్ష పాతిగా పవన్ కళ్యాణ్ ప్రశ్నించాలని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. గుంతకల్లు నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు నక్క నరప్ప మాట్లాడుతు హాస్టల్లో సందర్శన కార్యక్రమం చేపట్టినప్పుడు విద్యార్థుల సమస్యలు బయటకి వచ్చాయన్నారు.ఇంకా అనేక సమస్యలు బయటికి వస్తాయ నే కూటమి ప్రభుత్వం భయప డి జీవోని రిలీజ్ చేసిందన్నారు. ప్రభుత్వ విద్యావిధానం అభి వృద్ధి లక్ష్యంగా పనిచేయాలి కానీ కార్పొరేట్ విద్యాసంస్థల అభివృద్ధి లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని విమర్శించారు.సంవత్సర కాలంలో విద్యావ్యవస్థ పూర్తి గా నాశనం అయిపోయింద న్నారు.రెడ్బుక్ మీద పెట్టిన దృష్టి పిల్లల బుక్కులు మీద పెట్టలేదన్నారు.తక్షణమే జీవోని రద్దు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం గుంతకల్లు పట్టణ మండల అధ్యక్షులు మణికంఠ,అనిల్ కుమార్ వాలంటీర్ నియోజకవర్గం అధ్యక్షులు పవన్ కుమార్ పట్టణ అధ్యక్షులు విష్ణు సాయి యాదవ్ విద్యార్థి విభాగం నాయకులు జయ రెడ్డి,శివ, అభి,అశోక్,మధు,అజయ్, గణేష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రోగికి అండగా మురళిరాజు




**కాకినాడ ఆగస్టు 18 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన నల్ల వెంకటరమణను వైఎస్సార్సీపీ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు స్వయంగా పలకరించారు. వారి ఆరోగ్య స్థితి గురించి ఆరా తీసి, కుటుంబానికి 5,000 ఆర్థిక సహాయం అందించారు. ఎలాంటి కష్టమైనా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జువ్వల సుజాత, బాబులు, బొల్లు నాగేశ్వరరావు, పోకనాటి వెంకటేశ్వరరావు, తూపాటి బాబ్జి, తిమ్మిశెట్టి రాజా, దండ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.


## పాతపట్నం నియోజకవర్గంలో 5 మండలాల్లో నమోదు అయిన వర్షపాతం వివరాలు..



**పాతపట్నం ఆగస్టు 18 ప్రజాజ్యోతి న్యూస్..** 1) పాతపట్నం 40.2 2) మెలియాపుట్టి 37.2 3) హిరమండలం 09.4 4) ఎల్. ఎన్ పేట 2 8.4 వీవీ 5) కొత్తూరు 52.4 సోమవారం 18-08-25 2 రాత్రి 07:00 గంటల సమయం వరకు నమోదైన వర్షపాతం..

# తెలుగుదేశం పార్టీలో చేరిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పసగడుగుల బాబురావు,





రిటైర్డ్ ఎంఈఓ కంటే ఉదయ భాస్కర్ చౌదరి పార్టీలోకిసాదరంగా స్వాగతించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి స్వామి** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట మండలం మామిడాడ గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పసగ డుగుల బాబురావు, గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ కంటే ఉదయ భాస్కర్ చౌదరి తమ అనుచరులు తో కలిసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. అనంతరం సూపర్ సిక్స్ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోకి చంద్రబాబు పాలన విధానాన్ని సమర్థిస్తూ జాయిన్ అవుతున్న బాబురావుకి, ఉదయ భాస్కర్ చౌదరికి స్వాగతం పలుతున్నానని ఇంతకాలం విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించిన వీరు పార్టీలోకి వచ్చి ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రభుత్వానికి, పార్టీకి వారదులుగా పనిచేయాలని ఈ మంచి ప్రభుత్వానికి రిటైర్డ్ ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు అందరూ కలిసి రావాలని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.ఈ సందర్భంగా రిటైర్డ్ హెడ్ మాస్టర్ బాబురావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలతో పాటు రోడ్లు, మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో పనిచేయాలని ఈరోజు తెలుగుదేశం పార్టీలో జాయిన్ అవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, బుర్రి సత్తిబాబు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు తోలేటి సూర్యనారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు కోన బాబురావు, మంచాల మల్లేశ్వరరావు, చంద్రమౌళి వెంకట శాస్త్రి, గోన చక్ర రావు, మామిడాడ టిడిపి నేతలు వేగి రామకృష్ణ,పెంట కోట సత్యనారాయణ, వేగి రాంబాబు, దేశెట్టి శ్రీనివాసరావు, అల్లు రామరాజు, కోరుమిల్లి రమణ, బొడ్డేటి అశోక్, దెయ్యాల సూర్యనారాయణ, అనిపెద్ది శ్రీనివాసరావు, దాడి వెంకటరమణ, వానపల్లి గంగాధర్, సుందరపు నాగు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సలహాలు సూచనలు అందించిన వ్యవసాయ శాఖ అధికారులు.

సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి మురళీకృష్ణ,మండల తాసిల్దార్ కనకరాజు, మండల వ్యవసాయ అధికారి బి నాగరాజు, పంట పొలాలని పరిశీలించారు.



**ఆచంట ఆగస్టు 18 ప్రజాజ్యోతి ప్రతినిధి** : సోమవారం ఆచంట మండలంలోని ఆచంట ,పెనుమంచిలి ఆచంట వేమవరం గ్రామాలలో ముంపుకి గురైన వరి పంట పొలాలను సహాయ వ్యవసాయ సంచాలకులు పాలకొల్లు డా.పి. మురళీ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి బి.నాగరాజు మండల తహసీల్దార్ జి.కనకరాజు పరిశీలించారు. నీటి ముంపుకు వరిలో తీసుకోవలసిన మెళకువలు ఏడిఏ రైతులకు వివరించారు. ప్రస్తుత ఆగస్టు మాసంలో కురుస్తున్న అధిక వర్షాలకు పల్లపు ప్రాంతాలలో వరి పంట ఊడ్చిన దశ నుండి పిలకలు దశలో నీట ముంపుకు గురికావడం జరిగిందని ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసిన ఎం.టి.యు 1318, స్వర్ణ,సంపద స్వర్ణ,ఎం.టి.యు 1061 మరియు ఎం.టి.యు 1064 రకాలు ఐదు రోజుల వరకు ముంపును తట్టుకుంటాయి. పంట ఊడ్చిన వెంటనే నీట మునిగి మొక్కలు చనిపోయిన ఎడల మనేదలు వేసుకోవాలని సూచించారు. అలాగే పిలకల దశలో మునిగితే పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు ముంపును తట్టుకుంటాయి. అదే ముంపును తట్టుకునే ఎం.టి.యు 1064, పి.ఎల్.ఎ 1100 వంటి రకాలు వారం రోజుల వరకు మునక తట్టుకుంటాయి,ఆకులు పైకి కనిపిస్తూ 30 -40 సెంటీ మీటర్ల నీరు నిలబడే పల్లపు ప్రాంతల్లోని మధ్యస్థ ముంపుని కూడా తట్టుకుంటాయని అదే ఎం.టి.యు 1232 రకం అయితే 10 -12 రోజుల పాటు తాత్కాలిక ముంపును కూడా తట్టుకుంటుందని అన్నారు.పిలకలు కట్టే దశలో నీట మునిగిన వరి పొలం త్వరగా పుంజుకోవడానికి, వీలైనంత త్వరగా నీటిని తీసివేసి ఎకరానికి 20 కిలోల యూరియా మరియు 10 -15 కిలోల పొటాష్ అదనంగా వేసుకోవాలని. ఆచంట మండలంలో సుమారుగా అధిక వర్షాల కారణంగా 1095 ఎకరాలలో పంట ప్రాథమికంగా ముంపుకు గురైనట్లుగా గుర్తించడమైనదని మండల వ్యవసాయ అధికారి బి. నాగరాజు తెలియజేసినారు.

# మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం పచ్చి దగా...

ఉచిత బస్సుకు ఆంక్షలెందుకు? ...
మోసం చేయడం లో చంద్రబాబు మాస్టర్ డిగ్రీ ...
మహిళలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం...




**పాతపట్నం ఆగస్టు 18 ప్రజాజ్యోతి న్యూస్..** వైఎస్ఆర్సీపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుండి మహిళలకు రక్షణ కరువైంది. ఎక్కడ చూసినా మహిళల మీద అఘాయత్యాలు జరుగుతూనే ఉన్నాయి. మహిళలలు బయటకు వచ్చి వారిపైన జరిగే అరాచకాలను, అఘాయత్యాలను చెబుతామంటే పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు. ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించడమే తప్ప, మరో పని లేనట్లు పోలీసులు వ్యవహరిస్తున్నారు. జగనన్న పరిపాలనలో దిశ యాప్ ద్వారా మహిళలకు ఆపద జరిగితే వెంటనే చర్యలు తీసుకొనేవారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం లో దిశ యాప్ ను కాపీ కొట్టి శక్తి యాప్ ను తీసుకువచ్చినా ఉపయోగం లేకుండా పోతుంది. నాడు రాష్ట్రంలో ఎక్కడికి అయిన ఉచిత బస్సు అని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం నేడు ఫ్రీ బస్సు పథకానికి అడుగుఅడుగున షరతులు విధించడం పై మండిపడ్డారు. పచ్చి అబద్ధాలతో మోసం చేసిన కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ఆంక్షలు విధించడం మహిళలను మోసం చేయడమే అని అన్నారు. ఇవాళ తిరుపతి కి నో ఫ్రీ బస్సు ? శ్రీకాళహస్తికి నో ఫ్రీ బస్సు? శ్రీశైలం కి నో ఫ్రీ బస్సు ? అలాంటప్పుడు ఈ తరహా యాడ్ లతో ఎందుకు మహిళలను మోసం చేశారు. ఇవాళ మహిళలకు ఏ బస్సు ఉచితమో అర్థం కావట్లేదని చెప్పారు. మహిళలకు రాష్ట్రంలో ఎక్కడి నుండి అయినా ఎక్కడికి అయిన బస్సు ప్రయాణం ఉచితం అని చెప్పారు. ఇప్పుడేమో 16 రకాల బస్సులు ఉంటే 5 రకాల బస్సు లోనే ఉచిత ప్రయాణం, మిగిలిన బస్సులో లేదు అని చెబుతున్నారు. మరో వైపు 18 ఏళ్లు నిండిన వారికి ఆడబిడ్డనిది ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేసింది జగనన్న మాత్రమేనని తెలియజేశారు. రెండు కోట్ల మంది ఆడబిడ్డ నిధి ఎగ్గొట్టారు. ఆడబిడ్డ నిధి పథకానికి 33 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా ఇంతవరకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం సూపర్ హిట్టా? కోటిమందికి నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడాన్ని సూపర్ హిట్ అంటారా? ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగం ఇవ్వకపోవడం సూపర్ హిట్టా? ఇది సూపర్ హిట్ కాదు అట్టర్ ప్లాప్ అని అన్నారు.

## ప్రజల భద్రతే ప్రథమం బాపట్ల ఎస్పీ తుషార్ డూడి

నీటమునిగిన కల్వర్టుల వద్ద పహారా, టోల్‌ఫ్రీ నెంబర్లతో సహాయం



**బాపట్ల ఆగస్టు 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధ)** లోతట్టు ప్రదేశాల్లో వరద పరిస్థితులు పరిశీలించిన బాపట్ల ఎస్పీ ఎగువ వర్షాల కారణంగా కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో వరద ముంపు పరిస్థితులు ఏర్పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని, జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ సోమవారం కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని లోతట్టు గ్రామాలను స్వయంగా పరిశీలించారు.నీటిమునిగిన కల్వర్టులు, రహదారుల వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఇప్పటికే పెదపులివర్రు, దోనేపూడి ప్రాంతాల్లో కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్నందున అక్కడ ప్రత్యేక పహారా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 12 చోట్ల పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. వరద నీటిలోకి దిగకూడదని, మునిగిన రహదారులపై ప్రయాణించవద్దని హెచ్చరించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో టోల్‌ఫ్రీ నెంబరు 112 లేదా 100కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు.ఈ పరిశీలనలో డీఎస్పీ శ్రీనివాసరావు, ఎఫ్బీ ఇన్స్పెక్టర్ నారాయణ, స్థానిక ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాపట్లలో ఆటో వర్కర్స్ యూనియన్ స్టాండ్ ప్రారంభం



**బాపట్ల ఆగస్టు 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలోని పాండురంగాపురంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆటో వర్కర్స్ యూనియన్ ఆటో స్టాండ్ సోమవారం ప్రారంభమైంది. సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయ్‌కుమార్ సిఐటియు జెండా ఆవిష్కరించి స్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటో కార్మికులు ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడం అభినందనీయం అన్నారు. అయితే ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పరిమిత వేగంతో, పరిమిత ప్రయాణికులతో సురక్షితంగా నడపాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని కార్మికులకు సూచించారు.కార్యక్రమంలో సిఐటియు నాయకుడు కె.శరత్, యూనియన్ కొత్త కమిటీ అధ్యక్షుడు బి. రాఘవరెడ్డి, కార్యదర్శి కె. ప్రేమ్ చక్రవర్తి, కోశాధికారి జి. శివారెడ్డి, సభ్యులు శ్రీనివాసరెడ్డి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోడూరులో శ్రీ భక్త ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

హెూమాలు, ప్రత్యేక పూజలు, అఖండ అన్న సమారాధన



**ప్రజా జ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు, ఆగస్టు -18:** పోడూరు మండలం పోడూరు శివారు పూజారి వారి గరువు సమీపంలో రజికపేట వద్ద వేంచేసియున్న శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం ఏడవ వార్షికోత్సవ మహెూత్సవం పురస్కరించుకుని ఏకాదశి మంగళవారం హెూమాలు, కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని ఆలయ చైర్మన్ యండమూరి దొరబాబు తెలిపారు. భక్తుల ఆధ్వర్యంలో అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నామని దొరబాబు తెలిపారు. పోడూరు పరిసర గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని, అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని దొరబాబు విజ్ఞప్తి చేశారు.

## 12.కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మాణం చేపట్టగవర్షాల కారణంగా కొట్టుకుపోయిన ఎగువశోభ గ్రామ తారు రోడ్డును పరిశీలించిన అనంతగిరి మండల జడ్పీ

.టి.సి గంగరాజు.



**అనంతగిరి మండలం. ఆగస్టు 18. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. ఎగువశోభ గ్రామ పంచాయతీ పరిధి, బిసుపురం గ్రామం నుండి మొదలుకొని ఎగువ శోభ దిగువ శోభ గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం కొరకు వైయస్సార్ ప్రభుత్వంలో సుమారు 12. కోట్ల రూపాయలు నిధులు మంజూరు కాగా మంజూరైన నిధులతో మూడు సంవత్సరాల క్రితంసంబంధిత కాంట్రాక్టర్ తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడం వల్ల రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వలన రోడ్డు మొత్తం కొట్టుకుపోయింది.సమాచారం తెలుసుకున్న మండల జడ్పి.టి.సి గంగరాజు సోమవారం నాడు రోడ్డును పరిశీలించారు. మొత్తం రోడ్డు కొట్టుకుపోవడం రహదారే కనిపించకపోవడం చూసి అవ్వక్కయ్యారు. ఈ సందర్భంగాజడ్పి.టి.సి గంగరాజు మాట్లాడుతూ గత పాలకులు.అధికారులు. కాంట్రాక్టర్ కుమ్మక్కై రోడ్డు నిర్మాణంలో అవినీతికి పాల్పడి రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడం వలనే చిన్నపాటి వర్షాలకు రోడ్డు లేకుండా పోయిందని.రహదారి కొట్టుకుపోవడం వలన స్థానిక ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు స్పందించి రహదారి నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

# ఏపీలో రిఫైనరీ, యూరియా సమస్యపై కేంద్ర మంత్రులతో లోకేష్ తెన్నేటి భేటీ





## బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చర్చలు

**బాపట్ల ఆగస్టు 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, వ్యవసాయ అవసరాల కోసం తగిన సహకారం అందించాలని కోరుతూ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోకసభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్, సహచార ఎంపీలు కలిసి కేంద్ర మంత్రులను వరుసగా న్యూఢిల్లీలో కలిశారు. మొదటగా, కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరిని కలిసి ఆంధ్రప్రదేశ్‌లో బీపీసీఎల్ సంస్థ నిర్మించబోయే రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, పరిశ్రమల విస్తరణ, ఉపాధి అవకాశాల కోసం కీలకమని మంత్రి లోకేష్ ప్రస్తావించారు. త్వరితగతిన కార్యకలాపాలు ప్రారంభం కావడానికి కేంద్రం నుండి పూర్తి స్థాయి సహకారం అవసరమని కోరారు. తరువాత, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖల మంత్రి జె.పీ. నడ్డాను కలిసి ఏపీలో యూరియా కొరతపై చర్చించారు. రైతులు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని లోకేష్ మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన నడ్డా ఈనెల 21వ తేదీకి ముందే ఆంధ్రప్రదేశ్‌కు 29 వేల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, రైతులకు ఎరువుల కొరత రాకుండా కేంద్రం సహకరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కీలక ప్రాజెక్టులు త్వరగా ఆరంభమైతే ఆర్థికాభివృద్ధికి ఊతమిస్తాయని పేర్కొన్నారు. భేటీల్లో సహచార పార్లమెంట్ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# బీఈడీ కళాశాల పై చర్యలు తీసుకోవాలి

## ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు

**(ప్రజా జ్యోతి న్యూస్) కర్నూలు ఆగస్టు 18**

రాయలసీమ యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న బీఈడీ కళాశాలతో యూనివర్సిటీ అధికారులు కలిసిపోయి వారు ఇచ్చే ముడుపులకు తీసుకొని అనుమతులు ఇవ్వడం సరైనది కాదని యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య బసవ రావు ఆర్పిఎస్ ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు సందర్భంగా ఆర్పిఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న బీఈడీ కళాశాలో కేవలం జిరాక్స్ పేపర్లు చూసి అనుమతులు అడగడం దీనికి యూనివర్సిటీ అధికారులు సైతం తూతూ మంత్రంగా వెరిఫికేషన్ చేసినట్టు చేసి అనుమతులు ఇవ్వడం సరైంది కాదని అలాగే ఉమ్మడి జిల్లాలోని కొన్ని కళాశాలలకు బిల్డింగులు లేకుండా కేవలం అఫ్లేషన్ కు మాత్రమే బిల్డింగులు చూపి ఆ తరువాత ఏదో ఒక కమర్షియల్ కాంప్లెక్స్ లో ఆఫీస్ తీసుకొని అక్కడే అడ్మిషన్ ప్రక్రియ మొదలుపెట్టడం ఆ సంవత్సర మొత్తం పూర్తి చేస్తున్నారని అదేవిధంగా కొన్ని కళాశాలకు అర్హత గల ప్రిన్సిపాల్ సైతం లేరని తరగతులు కూడా నిర్వహించడం లేదని సరైన సిబ్బంది లేక కొంతమందితో సర్టిఫికెట్లు పెట్టించుకుని వారికి అడపదడప నామ మాత్రంగా కొంత డబ్బు చెల్లించి వారి సర్టిఫికెట్లు వాడుకొని అనుమతుల పొంది సొమ్ము చేసుకుంటున్నారు అదేవిధంగా బీఈడీ కళాశాలలకు సంబంధించి ఏదైతే ఎన్సీఈఆర్టీ నిబంధనలు ఉన్నాయో ఆ నిబంధనలు ఏ ఒక్క కళాశాల కూడా పాటించడం లేదని అలాంటి కళాశాల పైన ఉన్న భూములను సైతం అమ్ముకొని



పేపర్లు మాత్రమే చూపుతున్నారని ఏ ఒక్క కళాశాల కూడా ఎఫ్ డి ఆర్ లు కూడా ఉండవు అదేవిధంగా బ్లాక్ టీచింగ్ సంబంధించి సంబంధిత పాఠశాలల హెచ్ఎం లతో కొంత డబ్బు ఎరచూపి బ్లాక్ టీచింగ్ చేయకపోయినా చేసినట్లు చూపి ప్రాక్టికల్ జరుపకపోయిన జరిపినట్టు చూపి అ ప్రధానోపాధ్యాయులు ఏదైనా సమస్య అవుతుంది అని తెలిపారు యూనివర్సిటీ అధికారుల అండదండలు మాకు ఉన్నాయని మీకు ఏమి కాకుండా మేము చూసుకుంటామని పాఠశాలల ఉపాధ్యాయులను సైతం ప్రలోభ పెడుతున్నారని దీనిపై సమగ్రమైన విచారణ జరిపి ఎవరైతే దీనిలో యూనివర్సిటీ అధికారుల హస్తం ఉందో వారిపై చర్యలు తీసుకొని అదేవిధంగా నిబంధనలు పాటించని కళాశాలలకు ఆ అనుమతులు ఇవ్వద్దని యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య బసవ రావు కోరడం జరిగిందని దీనికి ఆయన స్పందిస్తూ అలాంటి ఏ కళాశాలలు ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని తెలిపారని అదేవిధంగా సంబంధిత కళాశాలపై చర్యలు తీసుకోకపోతే ఆధారాలతో పాటు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్పిఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు బాలాజీ,సాయి, వీరేంద్ర,బాబు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాల (టౌన్ మోడల్) నందు మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్





## భీమ్ ఆర్మీబి

## కళాశాల నందు క్రీడా మైదానాన్ని పునరుద్ధరించాలి

**(ప్రజా జ్యోతి న్యూస్) కర్నూలు ఆగస్టు 18** విద్యార్థులకనుగుణంగా మౌళిక సదుపాయాలైన త్రాగునీటి, మరుగుదొడ్ల సమస్యలను పరిష్కరించాలి స్థానిక కర్నూలు నగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల (టౌన్ మోడల్) నందు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జరిగిన పి జి ఆర్ యస్ నందు భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సంధర్భంగా భీమ్ ఆర్మీ రాష్ట్ర కన్వీనర్ యస్.విజయ భాస్కర్ మాట్లాడుతూ కర్నూలు నగర నడిబొడ్డున నెలకొన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పద్నాలుగు వందల యాభై మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని వారు కనీస మౌళిక వసతులు లేక విద్యార్థిని ,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అలాగే గతంలో ఎంతో మంది విద్యార్థులను క్రీడాకారులను జాతీయ, రాష్ట్ర స్థాయికి అందించిన ఘనత కళాశాలకుందని,కావున వెంటనే విద్యార్థులకనుగుణంగా క్రీడా మైదానాన్ని పునరుద్ధరణ చేయాలని మరియు విద్యార్థులకు మౌళిక సదుపాయాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ స్పందిస్తూ విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ నాయకులు కె.మోహన్ లు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి రమేష్ ప్రగాఢ సానుభూతి

**కాకినాడ జిల్లా గండేపల్లి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన జనసేన నాయకులు సత్తి సోమరాజు గారి చిన్నాన్న గారు సత్తి ఆదినారాయణ గారు ఇటీవల స్వర్గస్తులైనారు. ఈరోజు వారి దశదినకర్మ కార్యక్రమాన్ని ఉప్పలపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై ఆదినారాయణ గారి చిత్రపటాని కి పూలమాలలు సమర్పించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తి సోమరాజు, అంకం ఓంకృష్ణ, మాదారపు వీరబాబు, కాయల మణికంఠ, రేవూరి శ్రీనివాస్ ఇతరులు పాల్గొన్నారు



# మహిళల భద్రతే ప్రథమం బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలెజీలో శక్తి ఆప్ అవగాహన




**బాపట్ల ఆగస్టు 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహిళల భద్రత, రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన శక్తి ఆప్ వినియోగం, భద్రతా చర్యలపై అవగాహన కల్పించేందుకు బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు మహిళ చైల్డ్ సేఫ్టీ పోలీస్ అధికారి సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా హెడ్ క్వాటర్ శక్తి పోలీస్ సిబ్బంది వేణు, మునిబాబు, జానకి, స్వప్న,పాల్గొని విద్యార్థినులకు శక్తి యాప్ వినియోగ విధానం, అత్యవసర పరిస్థితుల్లో దాని ద్వారా లభించే సదుపాయాలపై వివరించారు. మహిళలు, యువతులు ఎలాంటి అవాంఛనీయ పరిస్థితుల్లో ఇరుక్కున్నా శక్తి ఆప్ బటన్ నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్, కంట్రోల్ రూమ్‌కు సమాచారం చేరుతుందని, వెంటనే పోలీసు బృందం సహాయం అందిస్తుందని అధికారులు విద్యార్థినులకు వివరించారు. అదేవిధంగా టోల్ ఫ్రీ నెంబర్లు 100 లేదా 112 ద్వారా తక్షణ సాయం పొందవచ్చని తెలిపారు. సమాజంలో మహిళల భద్రత అందరికీ బాధ్యత అని, విద్యార్థినులు ధైర్యంగా ముందుకు సాగి చదువులో, ఉద్యోగాలలో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసులు సెల్ఫ్ డిఫెన్స్, ట్రాఫిక్ సేఫ్టీ, సోషల్ మీడియా మోసాల నివారణ వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# స్టేట్ గెస్ట్ హౌస్ నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించిన

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు



**రాయచోటి ఆగస్టు 18 ప్రజా జ్యోతి** రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు స్టేట్ గెస్ట్ హౌస్ నందు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి విద్యుత్ మరియు రెవెన్యూ అధికారులకు ప్రజలకు సకాలంలో నాణ్యమైన విద్యుత్తును అందించి, రెవిన్యూ సమస్యలను తొందరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు..ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు..

# రాయచోటి ఉప విద్యా శాఖ అధికారిగా ఎల్.నాగయ్య



**రాయచోటి ఆగస్టు 18 ప్రజా జ్యోతి** రాయచోటి ఉప విద్యాశాఖ అధికారిగా ఎల్.నాగయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు.రాయచోటి విద్యాశాఖ డివిజన్ అధికారిగా గతంలో ఇక్కడ పనిచేస్తున్న శివప్రకాష్ రెడ్డి పదవి వివరణ పొందడంతో గత కొన్ని నెలలుగా ఆస్థానం ఖాళీగా ఉంది. ఈ మేరకు విద్యాశాఖ ఉత్తర్వులతో అన్నమయ్య జిల్లా పరిధిలోని నందలూరు మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న ఎల్.నాగయ్య పదోన్నతిపై రాయచోటి ఉప విద్యాశాఖ అధికారిగా(డివైఈఓ)బదిలీపై వచ్చారు.నూతన ఉప విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎల్.నాగయ్యకు నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరుశ్రీనివాసరాజు,ఎన్.టి.ఏ.నాయకులు వేణుమాధవరాజు,కొండూరు మురళీ మోహన్ రాజు,వెంకటసుబ్బయ్య,హరిప్రసాద్,ఉపాధ్యాయులు జగదీశ్వరయ్య,ఇలియాజ్ లు పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన డివైఈఓ నాగయ్య మాట్లాడుతూ రాయచోటి విద్యాశాఖ డివిజన్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించడమే కాకుండా బడి బయట పిల్లలను బడిలో చేర్పించేందుకు కృషి చేస్తానన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు,స్కూల్ కమిటీ సభ్యులతో కలిసి పని చేస్తానన్నారు.

# పింఛా ప్రాజెక్ట్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చాముకూరి గారితో కలిసి గేట్లను ఎత్తి నీటిని విడుదల చేసిన టిడిపి యువ నాయకులు

## మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు



**సుండుపల్లి మండలం ఆగస్టు 18 ప్రజా జ్యోతి** సోమవారం రోజు సాయంత్రం మండలంలోని పింఛా నందుగల పింఛా ప్రాజెక్టుకు వరద నీరు ఎక్కువ రావడంతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గారు మరియు జిల్లా ఇరిగేషన్ అధికారులతో కలిసి జలహారతి ఇచ్చి ప్రాజెక్టు గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరుడు టిడిపి యువ నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మరియు జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నిజమైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయాలి



వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు వంగిమల రంగారెడ్డి

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 18 ప్రజా జ్యోతి** నిజమైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయాలి అని అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టర్ ఆఫీసులో ఈరోజు వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు వంగిమల రంగారెడ్డి ఏపీ నిరుద్యోగ జేపీసీ రాష్ట్ర నాయకుడు ముప్పాల వెంకటరామరాజు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బండ్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి డిఆర్ఓ డిసిహెచ్ అధికారి ఆంజనేయులు గారికి ఈరోజు వినతి పత్రం సమర్పించడం జరిగింది కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వికలాంగుల కుటుంబాలను గుర్తించి మూడు వేలు పెన్షన్ 6000 10000 15000 ఇవ్వడం జరిగింది అయితే ఐదు ఆరు నెలల తర్వాత ఈ వికలాంగుల సర్టిఫికెట్లు భోగ సున్నాయని అన్నమానాలకు దారి తీసినది అయితే ఈ మధ్యకాలంలో మూడు నాలుగు నెలల నుంచి అన్ని జిల్లాలలో సర్వే చేయడం జరిగింది. ఈ సర్వేలో సర్వేకు వచ్చినటువంటి డాక్టర్లు అవగాహన లేకుండా వచ్చిన వారి దగ్గర ఫైల్ అన్ని తీసుకొని ఎవరు ఫైలు ఎవరికి ఇచ్చినారు తెలియని పరిస్థితి నిజమైన వికలాంగుడా కాదా అని ఆలోచించకుండా నిజమైన వికలాంగులకు నీవు వికలాంగుని కాదని ఈ సర్వేలో పర్సంటేజీ కేవలం తగ్గించడమనేది దారుణమైన విషయం ఈ దివ్యాంగుల సంఘాల అందరం కూడా కూటమి ప్రభుత్వం మన కుటుంబాలకు న్యాయం చేసే విధంగా మనకు పింఛన్ మంజూరు చేసినారని అందరం కూడా ఏకీభవించి ఆరోజు పాలాభిషేకం చేయడం జరిగింది. మా కుటుంబాలకు అన్యాయం జరగదని సదరం సర్టిఫికెట్లు పోతే పోనీ మా కుటుంబాలకే మేలు జరుగుతుందని ఆ రోజు మేము భావించడం జరిగింది. అయితే తీరా సర్వే పూర్తి అయిన తర్వాత నిజమైన వికలాంగులు కూడా నీవు వికలాంగుని కాదని ఈ డాక్టర్లు ఈ విధంగా ఇచ్చారో మాకు అర్థం కావడం లేదు ఇప్పుడు జరిగినటువంటి సర్వేలో మా వికలాంగుల కుటుంబాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతా ఉంది మేము కుల సంఘాలుగా ప్రభుత్వాలకు ఒకటే తెలియజేస్తున్నాం ఇది మళ్లీ రీ సర్వే పెట్టి నిజమైన వికలాంగులకు సదరం సర్టిఫికెట్లు న్యాయం జరగకపోతే 2016 చట్టం పైన పోరాటాలు చేసి వికలాంగులకు న్యాయం జరిగేంత వరకు మా సంఘాల గుండా పోరాడతామని మరి ఒకసారి ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో మల్ రెడ్డి ఆంజనేయులు బాబు మరి కొంతమంది వికలాంగులు హాజరు కావడం జరిగింది.

# తలసేమియా బాధిత బాలుడికి ప్రధాని సహాయనిధి నుండి రూ.3 లక్షల ఆర్థిక సాయం

చొరవ చూపిన ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన రోగి తల్లిదండ్రులు

**రామాపురం ఆగస్టు 18 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా, రామాపురం మండలానికి చెందిన నీలకంఠరావుపేట గ్రామానికి చెందిన పఠాన్ జాబీర్ అహమ్మద్ కుమారుడు షకీల్ అహమ్మద్ (వయస్సు 14) మేజర్ తలసేమియా అనే తీవ్రమైన జెనెటిక్ రక్త వ్యాధితో పోరాటం చేస్తున్నాడు. ఈ వ్యాధి చికిత్సకు లక్షలాది రూపాయలు అవసరమవు తుండగా, ఆర్థికంగా వెనుకబడిన ఈ కుటుంబానికి వైద్య ఖర్చులు భారంగా మారాయి. తమ కుమారుడి విషమ ఆరోగ్య పరిస్థితిని వివరిస్తూ, షకీల్ తల్లిదండ్రులు మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిని ఆశ్రయించారు. సంఘటిత పరిస్థితిని గమనించిన శ్రీకాంత్ రెడ్డి వెంటనే స్పందించి, బాలుని మెడికల్ రికార్డులను ఎంపీ పీవీ మిథున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసును ప్రధానమంత్రి జాతీయ ఉపశమన నిధి పరిధిలోకి తీసుకురావాలని, తగిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ మిథున్ రెడ్డి కూడా వెంటనే స్పందిస్తూ, షకీల్ మెడికల్ డాక్యుమెంట్లు, సంబంధిత ధ్రువపత్రాలను ప్రధానమంత్రి కార్యాలయానికి పంపించారు. వారి చొరవకు స్పందనగా ప్రధాన మంత్రి కార్యాలయం, షకీల్‌కు బెంగళూరులోని ప్రముఖ ఆసుపత్రులలో ఒకటైన భగవాన్ మహావీర్ జైన్ హాస్పిటల్‌లో మేజర్ తలసేమియా చికిత్స నిమిత్తం రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా షకీల్ తల్లిదండ్రులు స్పందిస్తూ ప్రధానమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.3 లక్షల ఆర్థికసాయం మా కుటుంబానికి ఒక వరంగా నిలుస్తుందని, మా కుమారుడి ప్రాణాలను రక్షించేందుకు ఈ నిధులు ఉపయోగ పడతాయన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఎంపీ మిథున్ రెడ్డి గారికి, వెంటనే స్పందించి మద్దతుగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని భావోద్వేగంగా తెలిపారు.



# పింఛా ప్రాజెక్టు నుండి నీటి విడుదల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి.

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 18 ప్రజా జ్యోతి** పింఛా ప్రాజెక్టు జలాశయం నుండి నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం పింఛా ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి పొంగిపొర్లుతున్న దృష్ట్యా జలహారతితో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పింఛా ప్రాజెక్టుకు భారీ ఎత్తున వరద నీరుతో పింఛా ప్రాజెక్ట్ నిండిన నేపథ్యంలో పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పింఛా ప్రాజెక్టు కెపాసిటీ 327.60 కు చేరుకుందన్నారు. ప్రాజెక్టు నుండి కిందకు నీటిని విడుదల చేయడంతో కుడి కాలువ ఆయకట్టు ద్వారా 2,211 ఎకరాలకు, ఎడమ కాలువ ఆయకట్టు ద్వారా 1,562 ఎకరాలకు మొత్తం 3,773 ఎకరాలకు సాగు మరియు త్రాగునీటి అవసరాలకు నీతిని అందించడం జరుగుతోందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు సాగు మరియు తాగునీటి కి ఎటువంటి నీటి సమస్య ఉండదన్నారు. వర్షాల కారణంగా వరద ముప్పును తగ్గించడానికి ఫ్లడ్ గేట్లను అర అడుగు మేర ఎత్తడం జరిగిందని కుడి, ఎడమ కాలువకు సంబంధించిన చెరువులకి నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఎడమ కాలువకు సంబంధించిన చెరువులకు నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా, ప్రాజెక్టు దిగువన ఉన్న గ్రామాల ప్రజలు మరియు పశువుల కాపరులు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నీటి విడుదల జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ వెంకటరామయ్య, డిఈ చెంగల్ రాయులు, తాసిల్దార్, నీటిపారుదల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# చల్లగా చూడమ్మా పొలిమేర గంగమ్మ తల్లి

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

తండ్రి స్వర్గీయ మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే శ్రీ సుగవాసి పాలకొండ్రాయుడు గారిచే ఆలయ నిర్మాణం తనయుడు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట


అశేష జనవాహిని మధ్య అంగరంగ వైభవంగా జరిగిన గ్రామోత్సవం

గంగమ్మ నామాలతో మారుమోగిన పురవీధులు

చిన్నారుల నృత్యాలు, కోలాటాలు, బాజా బజంత్రీల నడుమ భక్తులకు దర్శనమిచ్చిన గంగమ్మ తల్లి...

మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ చండీ హోమం ప్రధాన కలశ స్థాపన,యంత్ర స్థాపన అనంతరం విగ్రహ ప్రతిష్ట

**రాయచోటి ఆగస్టు 18 ప్రజా జ్యోతి** రాయచోటి నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భక్తుల కోర్కెలు తీర్చి కొంగుబంగారంగా కొలిచే గంగమ్మను టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు గారు ప్రార్థించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లోని గాలివీడు రోడ్డు మార్గమధ్యలో గల గంగమ్మ ఆలయాని స్వర్గీయ మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే శ్రీ సుగవాసి పాలకొండ్రాయుడు గారు నిర్మించారు. తన తనయుడు టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు గారి ఆధ్వర్యంలో తన అక్క బావ గార్లు సుగవాసి పాలకొండ్రాయుడు గారి కుమార్తె,అల్లుడు కదిరి రేవతి,కదిరి ఉదయ్ భాస్కర్ గార్లు పాల్గొని వేదపండితులతో కలిసి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి. నేడు విగ్రహ ప్రతిష్ట గావించారు. మొదటి రోజు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు జరిపారు. రెండవరోజు అశేష జనవాహిని మధ్య అంగరంగ వైభవంగా అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. పట్టణం లోని పురవీదులన్ని గంగమ్మ నామాలతో మారుమోగాయి. చిన్నారుల నృత్యాలు, కోలాటాలు, బాజా బజంత్రీల నడుమ భక్తులకు గంగమ్మ దర్శనమిచ్చారు . నేడు మంగళ వాయిద్యాలు , వేదమంత్రాలు నడుమ హోమగుండం వద్ద పూజలు జరిపించి చండీ ప్రధాన కలశ స్థాపన, యంత్ర స్థాపన, అనంతరం గంగమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టించి ప్రాణప్రతిష్ట గావించారు. ఆలయ ఎదుట రక్షణ జ్వాలా దీపపు స్తంభానికి ప్రసాద్ బాబు భూమి పూజ చేసి ప్రారంభించారు. అమ్మవారి దర్శనార్థం మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సుగువాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ నేడు చాలా శుభదినం అని తన తండ్రి స్వర్గీయ పాలకొండరాయుడు గారు నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ గంగాదేవి దేవస్థానంలో అమ్మవారిని ప్రతిష్టించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. రాబోవు 41 రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని నేటి నుండి భక్తులు గంగమ్మను దర్శించుకొని యదా విధిగా పూజా కార్యక్రమాలు నిర్వహింకోవచ్చని తెలిపారు. అమ్మవారి దర్శనానికి పట్టణం లోని నలుమూల నుండి విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందించడంతోపాటు, బోజన సౌకర్యం కల్పించారు.



## రజకులకు నూతన దోభిఘాట్ల ప్రతిపాదనల కొరకు సమావేశం



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 18 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాలో పెరిగిన రజక జనాభా అనుగుణంగా రజకుల కోరకు కొత్త దోబిఘాట్ల మంజూరుకు ప్రభుత్వం ప్రతిపాదనలు కోరిందని ఉమ్మడి కడపజిల్లా బీసీ కార్పొరేషన్ ఈ.డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాయచోటి ఎంపిడిఓ గారి అధ్యక్షతన వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రజకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నూతన దోభిఘాట్ కొరకు 10లక్షలు మరియు పాత దోభిఘాట్ మరమ్మతు కొరకు 3లక్షలు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అన్నమయ్య రజక సంఘ అధ్యక్షులు టీ. రమేష్ బాబు మాట్లాడుతూ గాలివీడు, బండపల్లె, పొత్తుకురుపల్లె, రాయుడు కాలనీ వద్ద కొత్త దోభీఘాట్లు ఏర్పాటు చేస్తే రజకులకు సౌలభ్యంగా ఉంటుందని రాతపూర్వకంగా వినతిపత్రం అందించారు. అలాగే గున్నికుంట్ల రోడ్డు వద్ద మరియు దుల్లవారిపల్లె వద్ద ఉన్న దోభిఘాట్లు మరమ్మత్తు చేయించి, ఆక్రమణకు గురికాకుండా రక్షణ కంచె ఏర్పాటు చేయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో రజకులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఏం.వి రమణ, వి.శ్రీనివాసులు, బాలరాజు,రెడ్డయ్య, నటశేఖర్, ఆనంద్, రామ్మూర్తి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఎస్పీ గారి ఆదేశాల మేరకు విద్యార్థులకు శక్తి టీం బృందాల అవగాహన కార్యక్రమాలు



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 18 ప్రజా జ్యోతి** విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, ఈవ్ టీజింగ్ లపై విస్తృత అవగాహన కల్పిస్తున్న అన్నమయ్య జిల్లా పోలీసులు అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారి ఆదేశాల మేరకు, ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో శక్తి టీం బృందాలు సోమవారం పలు పాఠశాలల్లో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, డయల్ 112, శక్తి యాప్ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు మరియు మహిళలపై జరిగే నేరాలపై మరియు చట్టాలపై, సమాజంలో ఆడపిల్లలు/ మహిళలు/ యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చిస్తూ, బంగారు భవిష్యత్తు కోసం ఏవిధంగా ప్రవర్తించాలనే అంశాల గురించి వివరించారు. ఏదైనా సమస్య ఎదురైతే 112 నెంబర్ కు ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపాలని సూచించారు. అన్నమయ్య పోలీస్

## కోర్ లారీ ఢీకొట్టి హెూంగార్డు దుర్మరణం



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 18 ప్రజా జ్యోతి** కోర్ లారీ ఢీ కొట్టి హెూమ్ గార్డ్ దుర్మరణం చెందిన విషాదకర సంఘటన కురబలకోట మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. తంబళ్లపల్లె మండలం, కోటకొండ కు చెందిన బి ఈశ్వర్ నాయక్ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో హెూంగార్డుగా విధులు నిర్వర్తించడానికి వస్తుండగా, మార్గమధ్యం లోని కురబలకోట మండలం కడప క్రాస్ రోడ్డులో బైక్ ను కోరి లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో హెూం గార్డు అక్కడేకక్కడే దుర్మరణం చెందాడని పోలీసులు తెలిపారు

## ప్రజల పక్షాన పోరాడుతాం

ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మీడియా సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి




**వైయస్సార్ కడప జిల్లా ఆగస్టు 18 ప్రజా జ్యోతి** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలా ప్రజల పక్షాన ప్రభుత్వంపై పోరాడుతూనే ఉంటామని వైసిపి జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు ఈరోజు స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ చేసిన ఉద్యమాల వలన ఇచ్చిన హామీలను కొత్త గొప్ప అమలు చేస్తున్నారని అన్నారు ఈవీఎం మేనేజ్మెంట్ వల్లే అధికారంలోకి వచ్చారని లేకుంటే గెలిచే వారే కాదని అన్నారు ప్రతిపక్షం ఉండేదే ప్రజలకు మేలు చేసాడానికి అధికార పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ప్రతిపక్ష పార్టీగా ఎప్పుడు గొంతు విప్పు తుందన్నారు. మా పోరాటం వలన తల్లికి వందనం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అరకొరగా అమలు చేస్తున్నారన్నారు ఎన్నికల ముందు ఎస్సీ, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తారని అన్నారని ఎప్పుడు ఇస్తారు అని ప్రశ్నించారు వైయస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు విద్యావ్యవస్థ రూపురేఖలను మార్చాలని అన్నారు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల చాలామంది రైతులు పంటలు నష్టపోయారని రైతులను ఆదుకున్నారా కనీసం వాళ్లు పండించిన పంటలను మద్దతు ధరతో కొనుక్కునే పాపాల పోలేదన్నారు వైసీపీ అధికారంలోకి ఉన్నప్పుడు రైతు భరోసా కేంద్రాలలో యూరియా పాస్పెట్ వంటివి అందుబాటులో ఉండే అన్నారు గండి వీరాంజనేయ స్వామి ఆఖరి వారం కాబట్టి మహిళలందరూ దర్శనం కోసం ఫ్రీ బస్సు ఉంది కదా అని వెళితే అక్కడికి పోతే స్పెషల్ బస్సు అని ప్రతి ఒక్కరి మహిళల దగ్గర టికెట్లు డబ్బులు రాబట్టారని అన్నారు మహిళలకు నెలకు 1500 ఎప్పుడు ఇస్తారు అని ప్రశ్నించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com